Reg. No. 1118.
Founder: K. NAGESWARA RAO

ఆంధ్రపత్రిక

విడిపత్రిక అణా.
Editor: S. SAMBHU PRASAD.

Vol. 29. * ANDHRA PATRIKA, MADRAS, WEDNESDAY, 14-10-42 * No. 179

చైనా రష్యాలపై వత్తిడి తగ్గించుటకు కార్యక్రమం

ఇండియా, బర్మా బిల్లు

కామన్సులో అంగీకారం

సవరణలపై అమెరీ వివరణ

లండను, అక్టోబరు 13:—

ఇండియా, బర్మా (పెంపొరరీ అండు మినిలేనియసు) బిల్లుపై ఉపసంఘపరిశీలనయైన పిదప కామన్సుసభలో మూడవప్రతిపాదనగూడ ముగిసెను. ఇక నీబిల్లును ప్రభువుల సభలో అంగీకరింపవలసియున్నది. ఈ బిల్లుండో ప్రతిపాదన సమయంలోనే గతవారం భారతసమస్యపై చర్చజరిగెను.

ఎమర్జన్సీ కోర్టులు

ఇండియామీదికి దండయాత్ర భయముండటంచేత టూటీలు, ఆస్తి ప్రాణనష్టములు జరిగిన నేరములను విచారించుటకు రాష్ట్ర ప్రభుత్వములు ఎమర్జన్సీకోర్టులను స్థాపించుటకు అధికారమిస్తూ రెండవక్లాజులో యేర్పాటు చేయబడినది. దానిమీద అమెరీగారు మాట్లాడుతూ యీ కోర్టులు ఉరిశిక్ష విధించేటట్లయితే దానిని పునర్విమర్శన జేయుటకు ప్రత్యేకముగా నొకన్యాయస్థానముండుననియు అందు ఒక హైకోర్టు జడ్జి ఉండుననియు జెప్పిరి. ఇంకను దయాదాక్షిణ్యముల జూపవలసిందిగా, పిటిషను పెట్టుకొనేటట్లయితే దానిని వైస్రాయికే పెట్టుకోవలెను. ఇప్పుడీ క్లాజుప్రకారము అదివరలోవలె అప్పీలు చేసుకోటానికి ప్రీవీకౌన్సిలు ప్రత్యేకాంగీకారముకోసముదరఖాస్తు పెట్టుకొనే పద్ధతిని తీసివేసిరి. గత ఆరువత్సరములలో ప్రీవీకౌన్సిలు అప్పీలుకు అనుమతి కోరుచు 570 దరఖాస్తులు పెట్టబడినవి వాటిలో అయిదు మాత్రమే అంగీకరింపబడెననిరి. రంటిలో మాత్రమే అప్పీలు చేయుటానికి తగ్గ కారణాలున్నట్లు కనుగొని ప్రీవీకౌన్సిలు అంగీకరించెను. దండయాత్ర భయమున్న సమయములో మరణశిక్ష విధించిన తీర్పులు భాయంగాకుండా మూడు నాలుగు మాసములు ఆగియుండుట యుక్తము కాదనిరి.

రైతురక్షణ

నాల్గవక్లాజు, డబ్బుపెట్టుబడిదారులు రైతులయొక్క యు, ఆదిమతెగలవారి యొక్కయు భూములను స్వాధీనము జేసుకొనకుండా రక్షించుటకు దగినట్లు జేసిన యేర్పాటును చాల జాగ్రత్తగ నిర్వచించెను. దానిమీద హార్వేగారు (ఇండిపెండెంటు) మాట్లాడుచు యీ సమయములో తమ్ముదాము రక్షించుకోలేని ప్రజలను రక్షించుటకు కొత్తప్రయత్నములను ప్రభుత్వము జేయబూనుట ప్రశంసనీయ మనిరి.

అమెరీగారు మాట్లాడుచు యీ మధ్య కోర్టుల తీర్పులబట్టి అదివరకున్న రక్షణ సంకుచితముగ నున్నట్లు దేలెననియు, అతి గలవారికి యెక్కువ రక్షణము నొసంగుట వాంఛనీయమనియు జెప్పిరి.

మిగిలిన క్లాజు లన్నియును చర్చలేకుండ అంగీకరింపబడెను. బిల్లును మూడవసారి డివిజనుతో నవసరము లేకుండ అంగీకరించబడెను.

చైనా విదేశాంగమంత్రి

వాషింగ్టను, అక్టోబరు 13:—

చైనా విదేశాంగమంత్రి టి. వి. సూంగుగారు చైనాకు కొంతకాలము పోయిఉండవలెనని రూజ్వెల్టుఅధ్యక్షునివద్ద సెలవుపుచ్చుకొని పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ చైనామార్గమధ్యమున యెక్కడ ఆగేది తమ ప్రభుత్వము యెటులజెప్పునో అటులజరుగుననిరి. మార్గమధ్యమున మాస్కో వెళుతారా అని అడుగగా సూంగుగారు చెప్పలేనని ఇండియాగుండా మాత్రము వెళ్లునట్లును, అక్కడ ఆగుట లేదనియు చెప్పిరి.

గొప్ప తిరుగుదాడులకు రష్యనుల సన్నాహములు

రెండుచోట్ల పెద్ద సైన్యముతో విజృంభించగలరు

స్టాలిన్గ్రాడు రక్షణవిషయమై ఎక్కువ ధైర్యము

మాస్కో, అక్టోబరు 13:—

"స్టాలిన్‌గ్రాడును రక్షించుటకై ఆ నగరమునకు దక్షిణమునను, మాస్కో రంగమున రెజెవువద్దను స్మాలెన్స్కున కుత్తరమునను, గొప్ప తిరుగుదాడులు ప్రారంభించుటకుగాను రష్యనులు సేనలను పంపుచున్నారు." అని జర్మను రేడియో తెలిపినది.

స్టాలిన్గ్రాడురంగం

మాస్కో, అక్టోబరు 13:—

స్టాలిన్గ్రాడునగరమున కుత్తరమున కొంతదూరమున డాన్‌నదీతీరములందున్న రష్యనుసేనలు, నదిమీదుగా శత్రుసేనలును సప్లయిలును స్టాలిన్గ్రాడుకు రాకుండ అడ్డగించుచున్నవి. ముఖ్యముగా నది తూర్పు ఒడ్డున కచాలిస్కాయవద్ద రష్యనుసేనలు కేంద్రీకృతమైయున్నవి. తూర్పునుండి వాల్గా మీదుగా నగరములోని రష్యనులకు క్రొత్త సేనలు సహాయముగా రాగలుగునంతవరకు ఇచ్చటిసేనలు నగరమునకు పోవలసినపని యుండదు. జర్మను సప్లయిల నిరోధయత్నములోనే ఇవి నిమగ్నమై యుండవచ్చును.

డాన్‌తీరమునకేకాక, డాన్‌నుండి వాల్గా నదిమీదనున్న స్టాలిన్గ్రాడువరకు వచ్చు మార్గము పొడుగునను రష్యనుసేనలు కలవు గనుక నదిమీదుగా శత్రువు నగరమునకు సప్లయిలు తెచ్చుకొనుట చాలాశ్రమ సాధ్యమైనపని.

నగరమున కుత్తరమున డాన్‌ప్రదేశమునకన్న సమీపముగానున్న కొండలలో గొప్ప యుద్ధమునకుగాను ఆయత్తమగుచు ఉభయ పక్షములును వ్యూహములు పన్నుచున్నవి. స్టాలిన్గ్రాడుకుపోవు ముఖ్యమైనరోడు లిచ్చటి కొండలమీదుగా పోవుచున్నవి గనుక రష్యనులు ఇటువంటి కొండలను పట్టివేసిరి. శత్రుసప్లయిలు స్టాలిన్గ్రాడుకు చేరుటకు ఇందువల్ల మరొక ఆటంకము ఏర్పడినది. కడచిన కొలది దినములలో ఇచ్చట శత్రుసైనికులు చాలామంది మరణించిరి.

నగరములో

నగరములో ఉత్తరభాగమున ఫ్యాక్టరీల ప్రదేశమునందు జర్మనుసేనలు మరల యుద్ధము ప్రారంభించెను. ఒక ఫ్యాక్టరీలో జొరబడుటకు అవి చేసిన ప్రయత్నము ఫలించకపోగా, పైగా 200 మంది సైనికులను కోల్పోయెను. ట్రాక్టరు శకటములను తయారుచేయు బ్రహ్మాండమగు రష్యను ఫ్యాక్టరీ బాంబులకు వెఱవకుండ యథారీతిగా పనిసాగించుచునే యున్నది.

రైలుపట్టాలవంటి ఇనుప కడ్డీల నిండ బొత్తులుపాడిచి జర్మనువైమానికులు విమానములలో పైకితీసికొనిపోయి అయితాళ్లు వేలఅడుగుల నుండి క్రిందకు విసరివేసిరి. ఆ బొత్తులనిండ గాలిమారి కీచురాయివంటి హృదయవిదారకమగు శబ్దము చేసెను. రష్యనులను బెదరగొట్టుటకిదియొక ఉపాయం.

కాకసస్‌రంగం

మాస్కో, అక్టోబరు 13:—

కాకసస్ తూర్పుభాగమున గ్రాజ్నీ పెట్రోలుగనులకు పడమరగానున్న మజ్డాక్ ప్రదేశములో జర్మనులు క్రొత్తగా సైనికదివిజనులను, టాంకుడివిజనులనుచేర్చి పెట్రోలుగనులను చేరుకొనుటకై రోజూ ఏడెనిమిది సార్లు దాడులు సాగించుచున్నారు. జర్మనుల బింకమణచుటకై రష్యనులు అమోఘమైన తిరుగుదాడి ప్రారంభించిరి. ప్రప్రథమముననే రెండు శత్రుపటాలములను పెనుకకు నెట్టివేసిరి. మొత్తంమీద రష్యనులు కొంత స్థలమును ఆక్రమించుకొనగలిగిరని చెప్పవచ్చును. దానిని తిరిగి పట్టుకొనుటకుగాను వృథాశ్రమకులోనైన శత్రువుకు గొప్పనష్టము కలిగినది.

కాకసస్ పడమటి భాగమున నవరాసిస్కుకు ఆగ్నేయమునున్న శత్రువు కాకసస్ పర్వతములను దాటి నల్లసముద్రతీరమున టువెయ్సీ రేవుపట్టణములో ప్రవేశించుటకుగాను 15 రోజులనుండి విడువకుండ పోరుసాగించుచున్నాడు, కాని ఇంకను కనువుగారులనుండ పర్వతములను దాటిరాలేదు. జర్మనుల 109సంఖ్యగల మెసరస్మిట్సు స్పైటరు విమానములిక్కడ అట్టహాసము చేయుచున్నవి. జర్మను లొక్క అడుగు ముందుకువెయ్యలేదు. రష్యనులే శత్రువును వెనుకకుత్రోసి కొన్నిస్థలములను వశపరచుకొనిరి.

13 గంటల టాంకుయుద్ధము

ఇచ్చట 13 గంటలసేపు ఉభయపక్షముల టాంకులును హోరాహోరిగా పోరినవి. చివరకు శత్రుటాంకులు పలాయనమయ్యెను. కాని శత్రువు మరల మరల ముందుకువచ్చి వదలకుండ యుద్ధము చేయుచున్నాడు.

లెనిన్గ్రాడు రంగం

మాస్కో, అక్టోబరు 12:—

శత్రుసైనికుల వెనుకకు చేరి దొంగదెబ్బగా యుద్ధము సాగించు రష్యను గొరిల్లా సైనికులు శత్రుసైనికులతోను, సప్లయిలతోను నిండియున్న ఒకరైలును పట్టాలనుండి తప్పించిరి.

సిన్యావినో పట్టణమున కాగ్నేయమున యుద్ధభూమిలో ఆరువందలజర్మనులు నిన్న మరణించిరి. ఇంకొక శత్రుదాడియు ఈవిధముగానే నష్టకారణమయ్యెను. 400 మంది మరణించిరి. ఒక శత్రు సైనికస్థావరములో బడినది.

చలికాలము ప్రారంభం

రష్యా ఉత్తర భాగములోను, మధ్య భాగములోను చలికాలము బాగా మొదలుపెట్టినది. మంచు పడుచున్నది.

రష్యను నౌకాదళాధికారవర్గము

మాస్కో, అక్టోబరు 13:—

రష్యను సైనికాధికారులపైన కమిసార్లు లేనట్లే నౌకాదళాధికారులపైన గూడ ఇకమీద కమిసార్లుండరని రష్యా ప్రభుత్వము ప్రకటన వెలువరచెను.

జర్మనిసైనికులు రష్యావక్షంచేరుట

మాస్కో, అక్టోబరు 14:—

మజ్డాకుకు దక్షిణమున ఒక రష్యను సైనికదళము కొంతమేరను రాబట్టుకొనినట్లు రష్యను రేడియో తెలియజేసినది. కొందరు శత్రుసైనికులు జర్మనుపక్షము మాని రష్యను పక్షంలో చేరుచున్నారు.

దండయాత్ర భయము లేదు

విమానదాడులుజరుగవచ్చును

ఉత్కళప్రజలకు సివిల్ డిఫెన్సునభ్యుని ఉద్బోధ

కటకము, అక్టోబరు 13:—

నేటి మధ్యాహ్నము ఒరిస్సా సెక్రటేరియటులో పత్రికాప్రతినిధులతో సివిల్ డిఫెన్సుశాఖ సభ్యుడగు మిస్టర్ జె. పి. శ్రీవత్సవాగారు ప్రసంగించుచు, "జపాను దండెత్తుననుభయము లేదు. కాని విమానములనుండి బాంబులువేయుట సులభమే. ఉత్పత్తి నరికట్టుటకును, ప్రజలలో భీతాహము కలుగజేయుటకును వారు విమానములనుండి బాంబులు వేయవచ్చును." అని చెప్పిరి. మరియు వారుయిట్లుచెప్పిరి:—

వెలుపలినుండి వచ్చుభయము నెదుర్కొనుటకు ఒరిస్సాప్రజలు సిద్ధముగా నుండవలెను. ఒరిస్సా సముద్రతీరప్రదేశమగుటచే యితరప్రదేశములకంటె ప్రమాదము హెచ్చు. విమానదాడులు జరుగుచో ప్రజల ప్రాణములను రక్షించుటకు ప్రతిపురుషుడు, స్త్రీ సిద్ధముగా నుండవలెను.

ప్రమాద మిప్పు డెక్కువ

ఇదివరకుకంటె యిప్పుడు శత్రువిమానదాడులు జరుగునను భయము యెక్కువ కలదా? యని యడుగగా ఆకసము నిర్మలమగుకొలది భయము తప్పకహెచ్చునని సర్ జె. పి. శ్రీవత్సవాగారనిరి. విమానదాడి రక్షణ యేర్పాటులలో స్త్రీలు హెచ్చుగా పాల్గొనవలెననియు, ఉపద్రవములనుగూర్చి తెలియజేయుచో స్త్రీలు తప్పక యెక్కువగా చేరుదురనియు సర్ జ్వాలాప్రసాదుగారు చెప్పిరి.

దసరాలో బెంగాలున దీపనియమములుసడలింపబడవు

కలకత్తా, అక్టోబరు 13:—

ప్రస్తుతస్థితి మూలకముగా బెంగాలులో పూజాఉత్సవములలో ఏ. ఆర్. పి. దీపములకు సంబంధించిన నియమములను యేమాత్రము సడలింపరని ప్రభుత్వప్రకటన తెలుపుచున్నది. ఇండ్లలో ఎక్కువదీపములు వెలిగించుకొనుటకు అభ్యంతరము లేదుగాని, ఆ దీపకాంతి నియమములకు మించి వెలుపలికి ప్రసరింపరాదని ప్రకటన తెలుపుచున్నది.

కిస్కాపై అమెరికను విమానదాడి

వాషింగుటను, అక్టోబరు 14:—

అలూషియను దీవులలో జపాను ఆక్రమణలోనున్న కిస్కామీద అక్టోబరు 8, 9, 10 తేదీలయందు అమెరికను విమానాలు దాడి వెడలెను. రేవులోనున్న జపాను నావలు చాలా నష్టపరచబడెను.

చైనా-బర్మారోడ్డు తనిఖీ

చుంకింగు, అక్టోబరు 14:—

చైనాలోని రోడ్డును తనిఖీ చేయుటకు ఇండియా గవర్నమెంటువారి సివిలు ఇంజనీరు అను వేసుగారు చైనాకు విచ్చేసిరి. కుంకింగునుండి పోయాషాన్ వరకు పోయెడి బర్మారోడ్డును తనిఖీచేసెదరు. చైనాలోని రస్తాలగూర్చిన సభాసమావేశమునకు వేసుగారు హాజరయ్యెదరు. వీరు పారసీ జాతివారు.

అలాస్కారోడ్డు పూర్తియైనది

లండను, అక్టోబరు 13:—

కనడా ప్రభుత్వ ఆయుధోత్పత్తిశాఖ మంత్రియగు సి. డి. హోగారు నేడు మంగళవారం లండనులో ఇట్లు తెలియజేసిరి.

అలాస్కాలోని పెద్దరస్తా 1700 మైళ్లదూరముకలది. డిసెంబరు 1 తేదీకి పూర్తియగుచున్నది. గత వసంతఋతువులో యీ రస్తా నిర్మాణం ప్రారంభింపబడెను.

కెనడాలో బుడుతవిమానాల నిర్మాణం

కెనడాలో చిన్న బుడుతబాంబరు విమానాలు భారీ ప్రమాణంగా నిర్మింపబడుచున్నపని హోగారు నేడు తెలియజేసిరి.

రూజ్వెల్టుగారి రేడియో ప్రసంగము

శత్రువు ముంచిననావలకన్న ఎక్కువనావలు నిర్మించుచున్నాము

ఆయుధోత్పత్తిలో శత్రువును తలదన్నితిమి

వాషింగుటను, అక్టోబరు 13:—

"చైనా రష్యాలలో సమరము సాగించుచున్న శత్రువును లచ్చటినుండి మళ్లునట్లు చేయు నిమిత్తము శత్రువుకు క్రొత్త యుద్ధరంగములు కల్పించుటకై మిత్రమండలి ఒక కార్యక్రమమును తయారుచేసికొనియున్నది. కాని దానిని నెల్లడించిన శత్రువుకు తెలిసిపోవును గనుక, వెల్లడించుటకు వీలులేదు." అని అమెరికా సంయుక్తరాష్ట్రముల అధ్యక్షులగు రూజ్వెల్టుగారు చెప్పిరి.

వాషింగుటను, అక్టోబరు 13:—

రూజ్వెల్టుగారి ప్రసంగములో ఈ క్రింది సంగతులు కలవు:—

"విజయము సాధించు పట్టుదల అమెరికనులలో ఎక్కడలేని ఐకమత్యమును సమకూర్చినది.

మిత్రమండలి జయించితీరును.

మిత్రమండలిబలము దినదినాభివృద్ధి గాంచుచున్నది.

శత్రుదేశముల బలము గరిష్ఠపరిమితికి వచ్చినది గనుక ఇక హెచ్చుట అసంభవము. అదికాక యుద్ధములలో శత్రుబలము చాలా తగ్గిపోయినది.

మిత్రమండలిని శత్రువు భయములో నుంచు కాలము తీరినది. మిత్రమండలి ఎక్కడ క్రొత్త యుద్ధరంగములు మొదలుపెట్టునా అని శత్రువులు భయముతో ఎదురుచూచుచున్నారు.

యుద్ధ సామగ్రిని శత్రువుల కన్న మిత్రమండలి ఎక్కువగా తయారు చేయుచున్నది. శత్రువులు ముంచిన నావలకన్న ఎక్కువ నావలను నిర్మించెను. కనుక సప్లయిలను సైనికులను సముద్రము మీదుగా ఒకచోటినుండి ఒకచోటికి కొనిపోవుటకు నావలలోటు ఉండదు.

అమెరికా సంయుక్తరాష్ట్రముల యుద్ధపరిశ్రమలలో ఇప్పుడు ఎంతమంది పురుషులు కలరో అంతే మంది స్త్రీలు. పైసం వత్సరములలో ఆ పరిశ్రమలలో పనిచేయుచుండగలరు.

జర్మనీ ఇటలీ జపానుల యుద్ధసామర్థ్యమును కూలద్రోయుటయే మన ఆశయము.

చైనా రష్యాలపై వత్తిడి తగ్గించుటకై జపాను జర్మనీలకు ఎచ్చటెచ్చట క్రొత్త యుద్ధరంగము కల్పింపవలెనో నిర్ణయమైనది. కాని ఆనిర్ణయములను ఇప్పుడు బయటపెట్టుట అవివేకము. మన నిర్ణయములను శత్రువు చులుకనచేయుటలేదు. రష్యాపైన యుద్ధభారము తగ్గించునిమిత్తం మిత్రమండలి జర్మనీపై రెండవవైపునుండి దెబ్బకొట్టుటకై యూరోపు పశ్చిమభాగముమీద దండెత్తుట అసంభవమనియు రెండవరంగము ఉత్తమాటయనియు పైకి బింకములు పలుకుచున్న జర్మనీ మనము రెండవరంగము ఎచ్చట ప్రారంభింతు మోయని యూరోపు పశ్చిమభాగములో అన్నిచోట్లకును తన సేనలను పంపుచున్నది.

మిత్రమండలి బలాభివృద్ధి

మనబలాభివృద్ధియు, యుద్ధములో తమ బలవినాశనమును తమకుకలిగిన అపారనష్టమును పూర్తిగా భర్తీచేసికొనుటకు వీలు లేదన్న సంగతియును, శత్రువులకు తెలియును. దండెత్తకపోయినను ఏ నిమిషమున దండెత్తునోయను భావము కల్పించి మిత్రమండలి దేశములను అదుపులోనుంచినయంతకి ఇస్పాను పనిచేయుట లేదు. పైగా మిత్రమండలి ఏనిమిషమున ఎచ్చట దెబ్బకొట్టునో అని శత్రువులకే భయము కలుగుచున్నది.

జర్మను ప్రచారమంత్రి గోబెల్సుగారి ఇటీవలి ఉపన్యాసములో కోతలు కోయుట మానుకొనెను. చాలా కష్టములుపడి జర్మనులు జయము పొందవలెనని మాత్రము చెప్పెను.

జర్మనుల క్రూర్యము

తమ బలము తగ్గుచున్నందుకు ఆగ్రహముతో ఆక్రమిత ప్రాంతములలో జర్మనులు తమ క్రూర్యములను ఇనుమడించిరి. ఇందుకు బాధ్యులను జర్మను నాయకులను కనిపెట్టి తగినరీతిగా శిక్షించుటకు మిత్రమండలి ప్రతిన పూనియున్నది.

ఎక్కువనావల తయారు

సైనిక స్థావరములలోను నౌకానిర్మాణ కేంద్రములలోను ఆయుధఫ్యాక్టరీలలోను లక్షలకొలది అమెరికనులు శ్రద్ధాళువులై సంపూర్ణమగు ఉత్సాహముతో పనిసాగించుచున్నారు. మా దేశములోను బ్రిటను కనడాలలోను నావలపారముగా తయారగుటవల్ల సైనికులను సప్లయిలను ఒకచోటినుండి ఒకచోటికి వాటిపైనెక్కించి చేరవేయు విషయమున మనకు ఎట్టికొఱతయు నుండజాలదు.

ఎక్కువ కార్మికులకు అవశ్యకత

యుద్ధ పరిశ్రమలలో పనికి వలయునంతమంది బిచ్చికముగా ముందుకు రానిచో, యుద్ధ కార్యములకు గాను నిర్బంధముగా 20 ఏళ్లకు పైబడినవారినే కాక 18 ఏళ్లకు పైబడిన వారినందరిని గూడ చేర్చుకొనుపద్ధతి ఏర్పరచవలసి వచ్చును. శత్రువుకన్న అతిశయముగా యుద్ధసామగ్రి ఉత్పత్తిచేయుచున్న మనము, లక్షలకొలది ఎక్కువ కార్మికులను నియమించనిచో ఆ ఆధిక్యతను నిలుపుకొనజాలము.

యుద్ధము సాగించువిధమును నిర్భాగణ చేయు భారమును సేనానులకు నాయకులకు వదలివేయుట మంచిది. మన స్వాతంత్ర్యము మనభద్రత ఈ నిర్ణయములపైననే ఆధారపడియున్నది. మరల తలయెత్తి మిత్రమండలిని సవాలుచేయుటకు వీలు లేకుండ జర్మనీ ఇటలీ జపానుల సైనికశక్తిని తప్పక నాశనము చెయ్యగలము."

జెనరలుస్మట్సు

లండను చేరిరి

యుద్ధతంత్రము గూర్చి చర్చలు జరుగును

లండను, అక్టోబరు 14:—

దక్షిణాఫ్రికా యూనియను ప్రధాని జెనరలు స్మట్సుగారు నేడు లండను చేరిరి. ప్రభుత్వముతో సంప్రదింపులు జరుప వీరువచ్చినట్లు అధికారప్రకటన గావింపబడినది.

జెనరలుస్మట్సు ప్రకటన

జెనరలు స్మట్సుగారు లండను చేరగనే ఈ క్రింది ప్రకటన గావించిరి:—

"యుద్ధకార్యవిధానము గురించి సంభాషణలు జరుప లండనుకు రావలయునని చర్చిలుగారు నన్ను పలుమారులు ఆహ్వానించిరిగాని దక్షిణాఫ్రికాలోని పరిస్థితులనుబట్టి నేను ఇంతవరకు లండనుకు రాలేకపోతిని. కాని అప్పుడప్పుడు ఉత్తర అమెరికాకు వచ్చి అచ్చట యుద్ధరంగముల పరిస్థితులను మాచిపోవుచుంటిని.

ప్రస్తుతం ఈయుద్ధంలో మనము సంరక్షణ కార్యములతో ఊరకుండక శత్రువు నెదిరించి విజృంభించవలసిన సమయమువచ్చినది. ఈ దశలో ఆఫ్రికాఖండము అందు ముఖ్యముగ దక్షిణాఫ్రికా అన్నివిధముల ఆయువుపట్టు వంటిదని చెప్పవలెను. ఇచ్చట జరుగు యుద్ధ ఫలితములపై జయాపజయములు నిర్ణయమగును."

మిగుల ప్రాముఖ్యమగు విషయము

స్మట్సుగారు లండనుకు వచ్చుట మిగుల ప్రాముఖ్యమగు విషయమని రూటరు రాజకీయ విలేఖరి వ్రాయుచున్నాడు. యుద్ధతంత్రమునకు సంబంధించిన అన్నిముఖ్యనిర్ణయములందును బ్రిటిష్ యుద్ధమంత్రివర్గమువారింతవరకు స్మట్సుగారి సలహా ముందుగ పొందుచుండిరి. అంతేకాక మధ్యప్రాచ్య యుద్ధరంగములే యుద్ధపు జయాపజయములు నిర్ణయించగలవని అన్ని పక్షములవారు అభిప్రాయపడుచున్నారు. ఇటీవల చర్చిలుగారు టిబింబరోలో మాట్లాడుచు యుద్ధములో ఒక గొప్పఘట్టము ఆసన్నమగుచున్నదని సూచించిరి. దీనిని బట్టి యుద్ధనిర్వహణమునకు సంబంధించిన ముఖ్యవిషయముల గూర్చి చర్చలుప స్మట్సుగారు లండనుకు ఆహ్వానింపబడిరనియు, ఆ సంభాషణల ఫలితముగ కొన్ని ముఖ్యమగు నిర్ణయములు గావింపబడుననియు ఊహింపవచ్చును.

బర్మాప్రభుత్వము
రైల్వే డిపార్టుమెంటు
బర్మా రైల్వేలపై క్లెయిములు

ఇందుమూలంగా తెలియజేయునదేమనగా, బర్మా ఖాళీచేయక పూర్వము బర్మా రైల్వేలకు, సరఫరాచేసిన సరకులకు, చేసినపనికి, చేసిన సర్వీసులకు, లేక స్వంతదారుని పూచీపై గాకుండా రవాణాచేసిన కోచింగు కాలేకి, లేక గుడ్సు ట్రాఫిక్కుకు సంబంధించిన బిల్లులు చెల్లింపబడక ఎవరికైన వ్యక్తులకు గాని ఫరములకు గాని కంట్రాక్టర్లకు గాని. బాకీ యున్నయెడల సదరు క్లెయిములన్నియు 1942 సం॥ అక్టోబరు 31-వ తేదీ లోపుగా బర్మా రైల్వే ఆకౌంట్ల కంట్రోలరు, టెలిగ్రాఫ్ బిల్డింగు, సిమ్లాకు, దాఖలు చేసుకొనవలెను.

2 ప్రతి క్లెయిముతో, సాధ్యమైనంతవరకు, ఒరిజనల్సు, లేక బిల్లుల యొక్క కేటు కాపీలు, పర్చేజి ఆర్డర్లు, డెలివరీ నోట్సు, సరకులు, పార్సిలు, లేక లగేజి రసీదులు, బిల్సు ఆఫ్ లేడింగ్, అగ్రిమెంటులు జతపర్చవలెను.

3. ఇదివరకే క్లెయిములు దాఖలుచేసుకుని, అవి అందినట్లు రసీదులు వచ్చిన వారు తిరిగి దాఖలు చేసుకొన నక్కరలేదు.

సిమ్లా
22-9-1942

సెక్రెటరీ, బర్మా ప్రభుత్వము,
రైల్వేశాఖ, సిమ్లా.

ఇసుకబస్తాలు, ఇటుకగోడలు
మీ ప్రాణములను కాపాడవచ్చును
లేనిచో
మీరు మీవద్ద ఇన్సూరుచేసుకొనినయడల
మీ ఆశ్రితులను మేము కాపాడుదుము.
ప్రస్తుతము హెచ్చు ప్రీమియం అక్కరలేకుండనే, సివిలియనుల జీవితములకు యుద్ధాపాయమునుండి రక్షణ కలుగును.

చెల్లించిన క్లెయిములు	రూ. 26,00,00,000 లు మించినవి
అమలులోనున్న పాలిసీలు	రూ. 85,50,00,000 లకు దాటినది
1941 సం॥ సంవత్సరాదాయము సుమారు	రూ. 5,00,00,000
నిధుల మొత్తము దాదాపు	రూ. 30,00,00,000

ఓరియంటల్
గవర్నమెంటు సెక్యూరిటి లైఫ్ అస్యూరెన్సు కం॥ లిమిటెడ్.
స్థాపితము. 1874. హెడ్డాఫీసు : బొంబాయి.
బ్రాంచి ఆఫీసులు:-ఓరియంటల్ బిల్డింగ్సు, ఆర్మీనియన్ పేటి. జి.టి. మద్రాసు
"గ్రేస్ విల్లా", స్టేషన్ రోడ్డు, గుంటూరు.

నోటీసులు

మద్రాసు స్మాల్‌కాజ్ కోర్టు
దావా నెం. 1881/42

వాదులు:-యెలిషియన్ కంపెనీ లిమిటెడ్
ప్రతివాదులు:-1. మల్లాది వెంకటశాస్త్రి, 2. మల్లాది సూర్యనారాయణమూర్తి.

ఇందు మూలమున ప్రతివాదులకు తెలియపరచునదేమనగా రు. 140/-లకు వేసిన పైదావా 22-10-42 తేదీ 3-వ జడ్జి గారి యెదుట విచారణకు వాయిదా వేయబడినది.

రామానుజం & వెంకటశేషయ్య,
వాదుల తరఫు అడ్వకేట్లు.

మద్రాసు స్మాల్‌కాజ్ కోర్టు
దావా నెం. 1625/42.

వాదులు:-యెలిషియన్ కంపెనీ, లిమిటెడ్.
ప్రతివాదులు:—1. జి. పుల్లయ్య, 2. జే. వెంకటేశ్వరరావు.

ఇందుమూలమున 2-వ ప్రతివాదికి తెలియపరచున దేమనగా రు 108 లకు వేసిన పైదావా 23-10-42 తేదీ 3-వ జడ్జి గారియెదుట విచారణకై వాయిదా వేయబడినది.

రామానుజం & వెంకటశేషయ్య,
వాదులతరఫు అడ్వకేట్లు.

అమలాపురం సబార్డినేటు జడ్జి కోర్టు
C. S. No 29/31 I. A. 644/42

Between—

వాదులు—నందివాడ విశ్వేశ్వరరావుగారు వగయిరాలు రాజమండ్రి.

and

ప్రతివాదులు:—వాడ్రేవు వెంకట్రావు గారు వగయిరాలు పిఠాపురము.

పై గ్రంథములో తూర్పుగోదావరి జిల్లా రాజోలు తాలూకా పలివెల గ్రామములో వున్న ధర్మసత్రము కు ది 12-11-42 సంవిరము తేదీని, పలివెల గ్రామకాపురస్తులలో నుండిన్ని, పలివెల గ్రామముకు 5 మైళ్లు చుట్టుప్రక్కను వున్న గ్రామస్తులలో నుండిన్ని నలుగురు ట్రస్టీలను లేక ధర్మకర్తలను కోర్టువారు నియమించెదరు గావున అందుకు అంగీకరించువారు ది 12-11-42 సంవిరము తేదీని ఉదయము 11 గంటలకు అమలాపురము సబార్డినేటు జడ్జీవారియెదుట హాజరు కావలెను.

వాడ్రేవు చినవెంకటరత్నము,
3-10-42 మేనేజింగ ట్రస్టీ, పిఠాపురం.

మద్రాసు కార్పొరేషన్, మద్రాసు
స్పెషల్ వర్క్స డిపార్టుమెంటు
కంట్రాక్టు డి. ఎం. నెం. 128
2" ప్లాట్‌ఫారం పోత యిటుకల సప్లయి

ఇందుమూలమున తెలియజేయునదే మనగా 2" ప్లాట్‌ఫారం పోత యిటుకలు 20 లక్షలు సప్లయిచేయుటకు 1942 అక్టోబరు 27 మంగళవారం సా॥ 3 గంటల వరకు కమీషనరుగారిచే టెండర్లు తీసుకోబడును. టెండర్లు నిర్ణీతఫారంలో పంపాలి. సదరు ఫారాలు 1కి రు 1/- వంతున స్పెషల్ యింజనీర్ గారివద్ద దొరకుతవి.

టెండరు డిపాజిటు క్రింద రు 100/-లు కార్పొరేషన్ ట్రెజరీలో చెల్లించి పదరశీదు టెండరుతో జతపరిచి పంపాలి. మిగతా వివరాలు స్పెషల్ యింజనీరుగారికి వ్రాసి తెలుసుకోవచ్చును.

మద్రాసు కార్పొరేషన్ రిపన్ బిల్డింగ్సు
మద్రాసు 13-10-42
ఓ. పుల్లారెడ్డి
కమీషనరు.

కుష్టు, బొల్లి వగైరా
మేహమచ్చలు, సెగ, సవాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స. క్యాటలాగు ఉచితము. జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, వి. రెడ్డి అండ్ కో, (రిజిష్టర్డు) గోపాలపురం, తూర్పుగో॥ జిల్లా.

మహా సూర్యావర్తి
పైత్యరోగాలకు మంచిది
తు॥ 1-కి రు. 5.
ఆర్షరసాయనశాల, ముక్త్యాల

వేలు గణించండి
రేడియం బంగారంతో చేసిన నగలు అమ్మటానికి ఏజంట్లు కావాలి. ఒక జత చెవిపోగులు, ఒక జత గాజులు, రెండు ఉంగరాలు, 6 తులాల బంగారం శాంపిలుగా పంపుతాము. ఉచితంగా పంపబడు ఏజన్సీషరతులకు వ్రాసుకోండి.
b-1 (2-94)
ALLIED TRADERS
P. B. 261. LAHORE.

గంటలపంచాంగం

చిత్రభాను సం॥ ఆశ్వయుజ శు॥ షష్ఠి
1942 సం॥ అక్టోబరు 15 గురువారం
గు॥ మ రా 10-19 మూ రా 3-28 వర్జ్యం రా 2-0 మొ 3-29 కు. సరస్వతీపూజ.
శు॥ సప్తమి అక్టోబరు 16 శుక్రవారం
గు॥ స రా 7-53పూపా రా 1-46 వర్జ్యం ప 12-23 మొ 1-52 కు.

ఆంధ్రపత్రిక
1942-వ సం॥ అక్టోబరు 14 తేది
బుధవారము

మిత్రమండలివ్యూహము

చర్చిలు ప్రధాని, రూజ్వెల్టు అధ్యక్షుడు గత రెండు మూడు రోజులలోను సంగ్రామపరిస్థితులను సమీక్షించుచు ప్రసంగించిరి. ఉభయుల ప్రసంగములలోను, దినదిన ప్రవర్ధమాన మగు మిత్రమండలి బలమునందును, సత్వరవిజయము నందును గాఢతర మగు విశ్వాసము వెల్లివిరియుచున్నది. వీరిలో చర్చిలు ప్రధాని బ్రిటనుయొక్క సైనిక, నౌకావిమానబలములను, రూజ్వెల్టు అధ్యక్షుడు అమెరికను ఆయుధ యంత్రాగారములను ఇపుడే పరీక్షించి వచ్చిరి. అందుచే, వారి విశ్వాసము యథార్థ పరిస్థితులపైననే ఆధారపడియుండు ననుట కెట్టి సందియమును లేదు. ఇది, ఆంగ్లదేశము నందును, అమెరికాయందును ప్రజలను మరింత యుత్సాహపూరితులు గావించి, మరింత దీక్షతో యుద్ధ నిర్వహణకు కృషి సల్పునటుల నొనర్చును.

కాని, చర్చిలు ప్రధాని నుడివినటుల, మిత్రదేశముల ప్రజలు, విజయ మెటులైనను సిద్ధించు నని నమ్మి నిద్రించుటకు వీలులేదు. రష్యాపోరాటమున, జర్మను సైనిక యంత్రము చాల శిథిలమైన ను ఇంకను చాల బలముగనే యున్నది. గత మహాసంగ్రామమున వలె దీర్ఘకాల దిగ్బంధముచే జర్మను ప్రజలను ఆకలికి గురిచేసి లొంగదీయగల మని గాని, ప్రజలు తిరుగబడునటు లొనర్ప గల మని గాని తలచుటకు వీలులేదు. వెనుకటివలె గాక, ఇపుడు ఐరోపాఖండదేశములలో చాల భాగము పూర్తిగ నాజీ ఆక్రమణక్రిందనున్నది. అంతగ అవసర మగుచో, ఆక్రమిత ప్రాంతములనుండి ఆహార పదార్థములలాగుకొని వచ్చి ఉపయోగించుకొనెదము గాని జర్మనులు ఆకలిబాధలకు ఈసారి గురికారని ఇటీవల గోబెల్సు డివినవాక్యములను వట్టిబెదరింపులుగ పరిగణింపరాదు. ఆయుధ పరికరముల నిర్మించుకొనుటయందుగూడ, జర్మనీకి గల ప్రతిబంధకములు అంత ఎక్కువైనవి గావు. నాజీలు తమకు కావలసిన కార్మికులను ఆక్రమితదేశముల నుండి దిగుమతిచేసుకొనుచున్నారు. ఇక ముడిపదార్థములవిషయమున, అక్షరాజ్యముల స్థితి అంతక్లిష్టముగ లేదని, అమెరికాయందలి బ్రిటిషు రాయబారియగు హాలిఫాక్సుప్రభువు దెలిపిన సంఖ్యాంకు వెల్లడిచేయుచున్నవి. అంతకుపూర్వ మెటులున్నను, జపాను యుద్ధమున ప్రవేశించి, గనుల గడ్డలగు పసిఫిక్ దీవులను, బర్మా మలయాప్రాంతములను ఆక్రమించుకొనుటతో శత్రువుల ముడిపదార్థసంపత్తి బాగుగ హెచ్చెను. అందుచే, కాలము గడచిన కొలదియు మిత్రమండలికే అనుకూలమను అభిప్రాయమునకు స్వస్తి చెప్పవలసినదని హాలిఫాక్సు ప్రభువు దెలిపిన హెచ్చరికను మరువరాదు.

ఇట్టి స్థితిలో, రెండవ రంగమును ప్రారంభించు విషయమున బ్రిటిషు-అమెరికా ప్రభుత్వముల వైఖరి మరింత విచిత్రముగ గనుపింపక పోదు. రూజ్వెల్టు అధ్యక్షు డీవిషయమును గురించి మాటలాడుచు "శత్రుబలకేంద్రీకరణమును రష్యా చైనాలనుండి ఇతరదిక్కులకు మరల్చుట అవసర మనియు, అందుకుగాను జర్మనీ జపానులపై కొత్త యుద్ధరంగముల ప్రారంభింపవలసియున్నదనియు మిత్రమండలి దేశములన్నియు కలసి ఇదివరకే నిశ్చయించుకొని"రని పల్కెను. ఆవిషయము నెవరును కాదనుటలేదు. కాని ఆ నిర్ణయము అమలులోనికి రాకపోవుట మాత్రము రష్యాయందును, చైనాయందును ప్రజలకు విచారము గల్గించుచున్నది. రెండవ రంగమును వెంటనే ప్రారంభింపవలెనని వాదించువారిని "పైపురైటరు" యుద్ధశాస్త్రజ్ఞు లని రూజ్వెల్టుగారు హాస్యమొనర్చిరి. వెంటనే రెండవరంగమును ప్రారంభింపవలెనని హెచ్చరించుచున్న వారిలో స్టాలిను ప్రధానియు ఇతర రష్యను సైనిక నాయకులును చైనా యందలి సైనికాధికారులు నను ముఖ్యులు. వారు "పైపురైటరు స్ట్రాటజిస్టు" లని రూజువెల్టు అధ్యక్షుడు నుడివెదరని తలంపము. యుద్ధరంగములయందు జర్మనీ జపానులను జయప్రదముగ నింతవరకు నిరోధింపగల్గినది, ఈ రష్యను—చైనా సేనానులు మాత్రమేననువిషయము జ్ఞప్తియందుంచుకొనునెడల, వారి హెచ్చరికల నంతచులకనగ త్రోసివేయుటకు వీలుగాదు. మధ్యప్రాచ్య దేశములను, రష్యా—చైనాలను స్వయముగచూచి తెలిసికొనివచ్చిన విల్కీగారు — రెండవ రంగమును గురించి తాను రష్యాయందు నుడివిన వాక్యములగురించి మిత్రమండలి అధికారులలో కొందరుగా వించినవిమర్శలు "అనాలోచితమైన నోటిదురుకు ప్రసంగము"లనియు తా నచటప్రకటించినది "ఎన్నియో విషయములను గనుగొని తుట్టతుదకు తేల్చుకొనిన అభిప్రాయమ"నియు వెల్లడించిరి.

రష్యా—చైనాలు తుదివరకును పోరాడు నను విషయము నిజమే. కాని, వాని శక్తికి గూడ పరిమితిగలదు. శత్రువులచే నవి శిథిలమొనర్పబడువరకు వేచియుండి అపుడు బ్రిటను-అమెరికాలు 'రెండవరంగము'ను ప్రారంభించినయెడల, శత్రువులు తమబలములను నాదేశములనుండి ఉపసంహరించుకొని, కొత్తరంగమున కేంద్రీకరించుకొన గల్గుదురు. అందుచే, మిత్రమండలి నాయకులు తమ సన్నాహము లన్నియు పరిపూర్ణ మగువరకు దీర్ఘకాలము వేచియుండుటకంటె, ఇపుడున్న బలములతోనే, — శత్రువులితరరంగములలో చిక్కుకొనియున్నపుడు—వెంటనేపైబడుటయే ఉత్తమమైన సంగ్రామవ్యూహమను వాదము, నిరాధార మైనది గాదు. అందుచే, విల్కీగారు, రూజ్వెల్టు అధ్యక్షుని కలసి, తాను కనుగొని వచ్చినవివరముల దెలియజేసినపిదప, ఈ విషయమున అమెరికా—బ్రిటను వైఖరులయందు మార్పు గల్గు నని తలంపవలసియున్నది.

యుద్ధఖైదీలకు సంకెళ్లు

(*)

తటస్థరాజ్యంద్వారా రాయబారాలు

కామన్సు సభలో చర్చిలు ప్రకటన

లండను, అక్టోబరు 13:—

ఇటీవల ఫ్రాన్సులోస్తాలోని డీపీమీదకు బ్రిటిషుసేనలు దండెత్తివెళ్లి ఒకరోజుయుద్ధము చేసినప్పుడు జర్మనులు పట్టుకొనిన బ్రిటిషుసైనికులకు జర్మను సైనికాధికారులు సంకెళ్లు వేయుచున్నట్లుగా జర్మను రేడియోలో ప్రకటింపబడెను. ఆ విషయమై నేడు కామన్సుసభలో బ్రిటిషు ప్రధాని చర్చిలుగారిట్లు ప్రకటించిరి.

జెనీవ ఒడంబడిక

యుద్ధరంగములో పట్టుకోబడు యుద్ధఖైదీలకు సంకెళ్లు వేయుటయుక్తమని బ్రిటిష్ గవర్నమెంటువా రెప్పుడును హర్షించియుండలేదు. కాని, ఒక్కొక్కప్పుడు యుద్ధరంగములో అసాధారణ సందర్భ పరిస్థితులు ఏర్పడినప్పుడు యుద్ధఖైదీల భద్రతకొరకై అట్టి చర్యలు అవసరముకావచ్చును. యుద్ధరంగములో యుద్ధము జరుగుచున్నచోట పట్టుకోబడిన ఖైదీల విషయములో సంకెళ్లు వేయవచ్చునా కూడదా అనే విషయము జినీవా ఒడంబడికలో లేదు. అట్టి సందర్భ పరిస్థితులకు జినీవాఒడంబడిక వర్తింపనేరదు యుద్ధంలో పట్టుకోబడిన ఖైదీలు మరొక ప్రాంతమునకు పంపబడి అచట వారి విరోధి ప్రభుత్వరాజ్యంలో భద్రంగా మకాముగా ఉంచబడినప్పుడు అట్టి యుద్ధ ఖైదీలకు మాత్రము సంకెళ్లు వేయరాదని జినీవా ఒడంబడికలోని రెండవనిబంధనలో కలదు. ఈ ఒడంబడికకు బ్రిటిషు గవర్నమెంటున్ను, జర్మను గవర్నమెంటున్ను బద్ధులై ప్రవర్తింపవలసియున్నారు.

జర్మను ప్రభుత్వచర్య

జర్మనులచేతిలో డీపీవద్ద చిక్కిన 1370 మంది బ్రిటిష్ సైనికులకు జర్మనుప్రభుత్వము ఇప్పుడు సంకెళ్లువేయుచున్నది. ఇందువల్ల జినీవా ఒడంబడికను జర్మను గవర్నమెంటు అతిక్రమించి వ్యవహరించుచున్నది.

యుద్ధములో జరిగిన నష్టములకు ఆసైనికులు జవాబుదారులు కాజాలరు. కనుక, యుద్ధనష్టములకు హామీగా యుద్ధఖైదీలగు ఆసైనికులపై ప్రతీకారములు సల్పుట అక్రమము. బ్రిటిషు గవర్నమెంటువారు జినీవా ఒడంబడికను గౌరవించి పాటించుచునే యున్నారు.

తటస్థరాజ్యం రాయబారం

ఉభయపక్షముల శ్రేయోభిలాషియగు మరొక తటస్థరాజ్యంద్వారా, బ్రిటిషుప్రభుత్వాధిక్షేపణ జర్మనీకి తెలియజేయబడినది. జర్మనుప్రభుత్వం అట్టిచర్యలను జరుపుట విరమించ వలసినదిగా కోరబడెను. జర్మను ప్రభుత్వం అట్టిచర్యలను విరమించినయెడల, బ్రిటిషు గవర్నమెంటుకూడా తమ వశమందున్న జర్మనులయెడల కూడా ప్రతీకార చర్యలను జరుపకుండా చాలించుడమనును. కాబట్టి పైజెప్పిన ఉభయపక్ష మధ్యస్థ హితైషి రాజ్యముద్వారా మనముపంపిన అధిక్షేపణకు జవాబు వచ్చేవరకు, ఈ విషయమై నేను ఇంతకంటె వేరేమియు తిరిగి చెప్పజాలను. పైజెప్పిన మధ్యస్థ రాజ్యమువారు జరిపెడి రాయబారములకు ప్రతిబంధకముగా నుండునట్లు యీ విషయమై చర్చలను జరుపుట కూడదని నేను గర్హించుచున్నాను. జవాబు వచ్చినవెంటనే ఈ విషయమై మరొక ప్రకటన చేయబడును.

జర్మనీ తన వశమందున్న ఖయిదీలకు సంకెళ్లు వేయబడవలెననే ఉత్తరువును జర్మనీ రద్దుచేసినట్లయితే, బ్రిటిషు గవర్నమెంటు కూడా తనఆర్డరును రద్దుచేస్తుంది అని చర్చిలుగారు చెప్పిరి.

కార్మికపక్షపు నాయకులగు ఆర్థరు గ్రీనువుడుగారు చర్చిలుగారి అభిప్రాయ ప్రకటనను సమర్థించుచు మాట్లాడిరి. కన్సర్వేటివు పక్ష సభ్యులగు సిక్కుధారను గారు, చర్చిలుగారు చెప్పిన వాక్యాలలో ఒక మాటకు ఆక్షేపించుచు "యుద్ధ ఖైదీలను హామీగా యుంచుకొన్నట్లుగా భావించి యుద్ధనష్టములకై వారిపై ప్రతీకార చర్యలను జరుపవచ్చునని జర్మను గవర్నమెంటు తలంచుచున్నది"అని చర్చిలుగారు పల్కినయు "ప్రతీకార చర్యలను జరుపవచ్చును" అనే మాటనుబట్టి "ప్రతీకారములను జరుపవలెను" అనే అర్థం స్ఫురిస్తోంది అన్నారు.

అందుకు చర్చిలుగారిట్లు జవాబుచెప్పిరి. "యుద్ధనష్టపరిహారములకు హామీగా భావించినట్లయితే," అనేమాట అంతికముందు చెప్పియున్నాను గనుక, దానినిబట్టి, తరువాత వచ్చేమాటలను అన్వయించుకోవలెను, అని చర్చిలుగారు జవాబు చెప్పిరి.

కెనడాలో జర్మను ఖైదీలకు సంకెళ్లు

అట్లావా, అక్టోబరు 13:—

కెనడా ప్రభుత్వ వశమందు యుద్ధఖైదీలుగానున్న జర్మనులకు సంకెళ్లువేయవలసిన దని ప్రతీకారంగా కెనడా ప్రభుత్వము ఉత్తరువుచేసింది. ఆప్రకారంగానే కెనడాలో సంకెళ్లువేయబడుచున్నవి.

సింధుమంత్రివర్గనిర్మాణం

(॥)

ఎసెంబ్లీవర్గములలో సమాలోచనలు

కరాచీ, అక్టోబరు 13:—

వెంటనే రావలసిన దని తమపార్టీ సమావేశకర్తలు కోరగా ఎసెంబ్లీలో వివిధవర్గముల సభ్యులు చాలమంది న్యూఢిల్లీయిదివరకే వచ్చియున్నారు. ఇంకా కొంతమంది నేడు, రేపు వత్తురు. హిందూయతుల్లా మంత్రివర్గ మెట్టిదిగా నుండునో ఒకటి రెండు రోజులలో తెలియగలదు. ఎసెంబ్లీయందలి ముస్లిమ్‌లీగు పార్టీ నాయకుడగు ఖాన్‌బహద్దూర్ ఖురోగారు నేటిఉదయము వచ్చి మంత్రివర్గ నిర్మాణము విషయమై సర్ గులామ్‌హుస్సేన్ హిదాయతుల్లాగారితో మాట్లాడిరి.

ఇతరమంత్రుల స్థితి

మంత్రివర్గమునందలి యితర మంత్రుల స్థితి విషయమై రాజకీయ బృందములవారు చర్చించుచున్నారు. అల్లాబక్షునందు విశ్వాసము లేకపోవుటవలన గవర్నరు ఆతని బర్తరఫుచేసెను. ఇతరమంత్రులలో తనకు విశ్వాసములేదని గవర్నరు తెలిపియుండలేదు. కనుక యితరమంత్రులు రాజీనామానివ్వ సక్కరలేదు. తమయిష్టము వచ్చుచో రాజీనామా నివ్వవచ్చును. లేదా మంత్రివర్గములో నుండవచ్చును' అని అధికారులు తలంచుచున్నట్లున్నది. మిశ్రమంత్రివర్గ మేర్పరుచుటకు సర్ గులామ్ హుస్సేన్‌గారు గావించుచున్న ప్రయత్నం ఈ అభిప్రాయముపై నాధారపడియున్నది. అనగా వెళ్లదలచినవారు వెళ్లవచ్చును. ఉండదలచినవా రుండవచ్చును అను అభిప్రాయముపై నాధారపడియున్నది. తదనుసారముగా యిరువురుమంత్రులు మంత్రివర్గమునుండి వెళ్లిపోయిరి. మరి యిద్దరు, ఒకహిందువు, ఒక మహమ్మదీయుడు, యింకను తమపదవులలో నున్నారు. వివిధ పార్టీలవారికి ఒడంబడికకుదిరి కొయలిషను ప్రభుత్వ మేర్పడువరకు వీరు తమపదవులలో నుందురు.

ఉత్కళ ఆర్థికశాఖమంత్రి నిరసనము

కటకము, అక్టోబరు 12:—

'సింధుగవర్నరు విపరీతమైన చర్యకై కొనెను. రాజ్యాంగవిధానము యెడల నిరాదరణభావముతో ఆయన యిట్టిచర్యకై కొనెనని యెంచవచ్చును'అని అల్లాబక్షు బర్తరఫు విషయమై వ్యాఖ్యానము గావించుచు ఆర్థికశాఖమంత్రి పండిత గోదావరీశ్ మిశ్రాగారు చెప్పిరి. (యు. ప్రె)

ఈ కార్యాలయాన్ని మావశం చేయవలెను

నేషనలు గవర్నమెంటు మమ్ములను అధికారులుగ నియమించారు

బీహారులో ముప్వురి విచిత్రకోరిక

పాట్నా, అక్టోబరు 13:—

ఈనెల 13 వ తేదీని ముగ్గురుమనుష్యులు పాట్నాలో సబుడివిజనలు ఆఫీసరు కోర్టుకు వచ్చారు. "నేషనలు గవర్నమెంటువారు మాలో వకనిని సబు డివిజనలు ఆఫీసరుగాను మరివకరిని పేష్కారుగాను మూడవవానిని ఆర్డర్లీగా నియమించారు. గనుక యీ కార్యాలయమును మాకు వశపరచవలెనని వారు సబుడివిజనలు ఆఫీసరుతో చెప్పారు. పోలీసువారు వెంటనే వారిని ముగ్గురినిన్ను అరెస్టుచేశారు.

రాకపోకలు

మదరాసు, అక్టోబరు 14:—

ప్రధాన న్యాయమూర్తి సర్ లయనెల్ లీచ్ గారు నిన్న రాత్రి ఉదకమండలమునకు వెళ్లిరి.

డబ్ల్యూ. స్కాట్‌బ్రౌను ఐ. సి. ఎస్. గారు రివిన్యూ బోర్డు సభ్యుడు నిన్న రాత్రి క్యాలికట్టుకు వెళ్లిరి.

మదరాసు బిషప్వు రైట్ రెవరెండు ఏ. యం. హాలిస్ గారు నిన్న రాత్రి ఉదకమండలమున కేగిరి.

న్యా॥ ఏ. బెల్ గారు రివిన్యూ బోర్డు సభ్యుడు జి. డబ్ల్యూ. ప్రిస్ట్లీగారు నిన్న ఉదకమండలము నుండి చెన్నపురికి వచ్చిరి.

మదరాసు నెనేటు ఎన్నిక

మదరాసు, అక్టోబరు 14:—

మద్రాసు యూనివర్సిటీ సెనేటులో కార్పొరేషను ప్రతినిధిగా నుండి సభ్యత్వం అంతమైన ఆల్బర్టు జేసునాదన్‌గారి స్థానే శ్రీ ఎం. బాలసుబ్రహ్మణ్యంగారు పోటీలేక ఎన్నుకోబడిరి.

మద్రాసు అడ్వకేటు అరెస్టు

శ్రీ వడ్లమన్నాటి దామోదరరావుగారివై డిఫెన్సు రూల్సుక్రింద చర్య

మదరాసు, అక్టోబరు 14:—

మద్రాసులో అడ్వొకేటుగా నున్న శ్రీ వడ్లమన్నాటి దామోదరరావుగారిని రాయచేటలో యీవాళ ఉదయం పోలీసులు దేశరక్షణ నిబంధనల క్రింద అరెస్టుచేసిరి.

స్వదేశమిత్రన్ ఆఫీసులో ఏజెన్సీశాఖకు చెందిన శ్రీ ఎస్. వెంకట్రామన్ గారిని కూడా పోలీసులు మొన్నటిరోజున దేశరక్షణ నిబంధనక్రింద అరెస్టుచేసిరి.

వివర్శకులకు విల్కీ జవాబు

వాషింగటను, అక్టోబరు 13:—

విల్కీగారు వైనానుండి వచ్చిఅమెరికా సంయుక్తరాష్ట్రములలో మినియాపోలీసులో దిగిరి. మొదటఅనుకొన్నట్లు న్యూయార్కుకు పోక, వెంటనే రూజ్వెల్టుగారిని కలసికొనుటకై వాషింగటనుకు పోవుచున్నారు. వెంటనే రావలసిన దని రూజ్వెల్టుగారు వీరికి తంతి పంపిరి.

రెండవరంగము వెంటనే ప్రారంభించవలె నని తాముచేసినప్రకటన ప్రత్యేకముగా తాముచూసిన సంగతులపైన ఆధారపడియున్నదనియు, ఏమియు తెలియని విమర్శకులకు సమాధానము చెప్పుటతో ప్రొద్దుపుచ్చుట ప్రయోజనరహితమనియు విల్కీగారు చెప్పిరి.

సిపాయికి గుండుదెబ్బ తగులుట

మదరాసు, అక్టోబరు 14:—

నిన్న తిరువల్లిక్కేణి పెద్దమసీదుకు రంజాను ప్రార్థనలకుగాను ఆర్కాట్ రాకుమారుడు వెళ్లినపుడు వాడుక ప్రకారం వారి ఆగమనం సూచించటానికి గుండు ప్రేల్చబడెను. ఆగుండ్లలో నొకటి ప్రమాదవశమున తంబుస్వామి యను సిపాయి కుడిచేయికి తగిలి అతడు తీవ్రముగా గాయపడెను చికిత్సకై అతనిని జనరలు ఆసుపత్రిలో చేర్చిరి.

మేజర్ కుమారమంగళము

ఇటలీలో ఖైదీగా నున్నాడు

మద్రాసు, అక్టోబరు 13:—

డా॥ పి. సుబ్బరాయనుగారి కుమారుడు మేజర్ పి. పి. కుమారమంగళంగారు కనబడలేదని యిదివరలో ప్రకటింపబడెను. ఈయన యిప్పుడు ఇటలీవారి చేతులలో ఖైదీగా నున్నాడని భారత సైనిక ప్రధాన కార్యస్థానమునుండి డా॥ సుబ్బరాయనుగారికి సందేశము వచ్చినది.

డా॥ సుబ్బరాయను రష్యా వెళ్లుటలేదు

దేశములో అనేక పనులుండుటచేత రష్యా వెళ్లు సద్భావ రాయబారముతో తాను వెళ్లుటలేదని డా॥ సుబ్బరాయనుగారు తెలుపుచున్నారు. (అ. ప్రె.)

ఉద్యోగులమార్పు

సి. ఎ. రామకృష్ణను, ఐ. సి. ఎస్. గారు, సెలవునుండిరాగానే విజయనగరం సబుకలెక్టరుగ నియమింపబడిరి.

మహమ్మదుహిబక్షుల్లాగారు, అడ్వకేటు ఒరిజినలు సైడు 2 వ అసిస్టెంటు రిజిస్ట్రారుగ నియమింపబడిరి. ఆపనిలో నున్న ఎస్. వెంకటరామనుగారు, జిల్లా మునసబుగ నియమింపబడిరి.

మదరాసుకు చక్కెర, బియ్యము సప్లయి

మదరాసు, అక్టోబరు 14:—

మదరాసు ప్రభుత్వమువారు ఉత్తర ఇండియానుండి తెప్పించుచున్న చక్కెర వారం పది రోజులలో చేరనున్న దనియు అది చేరగనే సరకు సప్లయి యిపుడంత కఠినంగా నుండదనియు, జనవరినుండి మన రాష్ట్రములో చక్కెర ఫ్యాక్టరీల సరకు విడుదలగుననియు, రూఢిగా తెలియుచున్నది.

బియ్యం ధర యిపుడు పెరిగినను డిశంబరులో క్రొత్త పంటలు రాగానే తిరిగి మామూలుస్థితికి వచ్చునని యు, సరకు చాలినంత ఉన్న దనియు అధికారవర్గములం దెంచబడుచున్నది.

బంగారు వెండి ధరలు

చెన్నపురి, అక్టోబరు 14:—		12-30 ఇం.
పవరను 1-కి	(టోకుధర)	43-10-0
పవరను 1-కి	(చిల్లరధర)	43-12-0
పెట్లా బంగారు	(తులం)	58-14-0
గోల్డుమూసా తులము 1-కి		58-4-0
సీసు వెండి తులము 100-కి	(రెడి)	104-0-0
బారు వెండి ,,	(వాయి)	
వెండి తులం 1-కి		1-0-9

ప్రకటన

లక్కతో పాలిషుచేసిన కొయ్య సామానులు అనగా యెలెక్ట్రిక్ టేబుల్ స్టాండులు, ఎలెక్ట్రిక్ యిన్‌స్పెక్షన్ ల్యాంపులు, పిక్‌కూపన్లు పొడరుపెట్టెలు, సోడా ఓపెనర్లు, రబ్బరు స్టాంపుహోల్డర్లు, అగరుపత్తిస్టాండులు, పూలస్టాండులు వగయిరా కావలసినవారు మాకు వ్రాయుడు. సోల్ మాన్యఫాక్చరర్లు: ప్రతిభా జనరల్ ట్రేడింగ్ కంపెనీ, యేలూరు.

కనబడుటలేదు

నాకుమారుడు దూర్వాసుల వెంకట్రావు 12 సం॥ వయస్సు, 4½ అ॥ ఎత్తు, తెలుపుఛాయ, సన్నని దేహము, చురుకైన స్వభావము గలవాడు 2-వ ఫారం చదువుకొనుచు అనకాపల్లినుండి సుమారు 2 నెలలు క్రిందట ఎచ్చటికో వెళ్లిపోయినాడు. సదరు కుఱ్ఱవానిని మా వద్దకు తీసికొని వచ్చిన వారికి ఖర్చులున్ను, నా శక్తికొలది బహుమతియున్ను ఇస్తును. ఇట్లు, దూర్వాసుల నరసింహమూర్తి, బోర్డుస్కూల్ హెడ్‌మాష్టరు దూతూరు (Via) అనకాపల్లి విశాఖపట్నంజిల్లా.

అమ్మకము

3 చెరకు గానుగలు

(1-మిల్లు):—5 కోలలు (Rollers) గలది
2 కోలలు చెరకు బద్దలుకొట్టుటకు—
3 కోలలు చెరకు నలుపుటకు—పునాది (బెడ్ ప్లేటు) ఒకటే—హార్వీ యింజనీరింగు కంపెనీవారిచే తయారుచేయబడినది. కోలకొలత 12" × 18"—25 to 30 H. P. యింజనుచే నడుపబడును.

(2-వ మిల్లు):—కిర్లోస్కర్ వసంతి No 2, 3-వ మిల్లు):—కిర్లోస్కర్ కర్మత్—పశువులచేగాని, ఇంజనుచేగాని నడుపవచ్చును.

ఇవి సరసమైన ధరలకు యివ్వబడును. కావలసినవారు యీదిగువ ఎడ్రసుకు వ్రాయవలెను.

చెలికాని రామస్వామిబాబుగారు,
ఇంజనీరు,
రాయగడ.

హెచ్చరిక

శ్రీలంజిల్లా హొసూరు తాలూకా ఊడేశ్వర్దంతిరుపు తాండ్రకుంట గ్రామములోవుండు మొరుసుకొపుజాతి దొళసూరు నంజప్ప కుమారుడు తిమ్మరాయప్ప తెలియచేయడమేమనగా, నాసోదరుడైన గిరియప్ప సుమారు ఒక సంవత్సర మప్పుడు చనిపోయెను. అతనికి బిడ్డలు లేనందున, నంజప్ప అను పిల్లవానిని దత్తత చేసుకొనెను. ఇప్పుడు మాయన్న భార్య మల్లమ్మ కొందరి దుర్బోధనవల్ల సదరు మైసరు నంజప్పకు సొత్తును దక్కనివ్వకూడదను దురుద్దేశముతో, సొత్తు క్రయము లేక ఆధారము చేయవలెనని ఆలోచించుచున్నట్లు తెలియుచున్నది. కాన ఆమెనుండి అట్టి క్రయ, ఆధార, భోగ్యములు ఎవరైనను పొందినను చెల్లజాలవని యింగుమూలముగా హెచ్చరించుచున్నాడను.

తిమ్మరాయప్ప,
మైసరుకు గార్డియను

విదేశీయరకములకు తీసిపోని శిల్పు, కాటన్ గ్యాస్‌మ్యాంటిల్సు రకములు, అమెరికా LAXATIVE ట్యాబులెట్సు రకములు, దేశీయ ఆఫీసు పేస్టు (బంక) రకములు కావలసినవారు:—Box No. 1105, C/o Andhra Patrika కు వ్రాయుడు.

స్థాపితం: 1920
శ్రీకృష్ణా శ్రమము
కుష్టు, మేహ, సుఖ, బొల్లి మొదలగు దీర్ఘవ్యాధులకు గ్యారంటీ చికిత్స. రెడ్డి అండ్ కో, (రిజిష్టర్డు) గోపాలపురము, (వయా) తణుకు, తూర్పుగోదావరిజిల్లా

ఘనసార చందిని
శరీరోగమునకు వజ్రాయుధము. ఎరుపు, తెలుపు, పసిమి మొదలగు అందు శరీరోగములను స్త్రీల కుసుమవ్యాధులను ఖండించును. సీసా 1-కి రు. 1-4-0 పోస్టేజి. ప్రత్యేకం అనుపానమునకు చందిని అత్తరుసీసా రు 0-8-0
పి. శి. ఏ. అండు కంపెని,
ఆయుర్వేదసమాజం పెరిదేవి, నెల్లూరుజిల్లా
నెం. 8.

కనపడుటలేదు

రు. 50 లు బహుమతి

గుంటూరుజిల్లా తెనాలి తాలూకా

దుగ్గిరాల గ్రామశాపురస్తులు నిమ్మగడ్డ సంగయ్యగారి మనుమడు (కుమార్తె కుమారుడు) అగు సుమారు 18 సం॥ల వయసుగల్గి ఆరవఫారము (school final) చదువుతూ యున్న పరుచూరి శ్యామసుందరప్రసాదరావు యింటివద్ద చెప్పకుండా ఎచ్చటికో 26-9-42 తేది బయలుదేరి వెళ్లినాడు. చహా:—ఎడమకన్ను మెల్లగా నుండును. సదరు కుర్రవాని జాడ తెలియపరచినవారికి మా కృతజ్ఞతాపూర్వక వందనము లర్పించి రు. 50 ల బహుమతికూడా ఇచ్చెదము.

నిమ్మగడ్డ సంగయ్యగారి కుమార్డు
శ్రీరామయ్య.

Rs. 5000 REWARD

దిగంబర మునిపుంగవునిచే కనిపెట్టబడినది. రసవిషాదులు చేర్చక కస్తూరి, బంగారు, హిమాలయ పర్వత వనమూలికలతో ముపలితనము లోకములో లేకుండ చేయుటకు, వీర్యపటుత్వము లేనివారికి వీర్యశక్తి కలిగించుటకు, సంతాన ప్రాప్తిలేని స్త్రీలకు పుత్రభిక్ష పెట్టుటకు ప్రయత్నించి ఈ మహాయోగరాజము వెల్లడిచేయుట కవకాశము కలిగించితిమి.

గుణములేనిచో డబ్బు వాపసుచేతుము. గంటలో వీర్యమును గట్టిపరచి ఉల్లాసము కలిగించును. 60 మాత్రలు రు. 5, శాస్త్రీబలం పెంపొందే క్రీమ్ రు. 3 సీసా (పైతాళము)

Dr. A. S. Murthy, Chicacola.

చర్మవ్యాధులు

తామర, పుళ్లు, దురదలు, కురుపులు, గాట్లు, గాయములు, గోకడు పుళ్లు మొదలగు చర్మవ్యాధు లన్నియు

జర్మెక్సు

వాడినచో మానిపోవును.
క్రిమిసంహారకమయిన అంజనము.

లిటిల్సు ఓరియంటల్ బాం అండ్ ఫార్మక్యూటికల్సు లిమిటెడ్.
పోస్టుబాక్సు 67, మద్రాసు.

నం. 2

వనస్పతి సంబంధమైన సుఖవిరేచనకారి

మలబద్ధకముచేతను, దానివలన కలిగే జబ్బుచేతను యేల బాధపడెదరు? లిక్సన్ సేవించి చో మలబద్ధకము శీఘ్రముగ నివారణయగును.

మలబద్ధకమువలన అలసట, అజీర్తి, మనస్సు క్రుంగుట, పిత్తము, ఆకలిమాంద్యము, తలనొప్పి, నిద్రలేకపోవుట, ధాతుక్షయము, ఇతరజబ్బులు కలుగుచున్నవి.

లిక్సన్ రెండువిధములుగాచేయబడుచున్నది. లిక్సన్ యెలిక్సిర్—ద్రవరూపము—మరియు లిక్సన్ లోజెంజెస్. మీకు కావలసిన దానిని తీసికొనుడు.

LIXEN

అలెన్ అండ్ హాన్‌బరీస్ లిమిటెడ్.
(ఇంగ్లండులో ఇన్‌కార్పొరేటు చేయబడినది.)
క్లయివ్ బిల్డింగ్సు, కలకత్తా.

L2.i37.

ఆంధ్రదేశ వార్తలు

గరగపర్రు

అక్టో 10:—స్థానిక ప్రముఖులు శ్రీ బైరా రామరాజుగారు రెండుమాసములనుండి బీదలగు ఆదిఆంధ్రులకు క్రయిస్తవులకు అన్నదానం గావించుచున్నారు. (ఒ. వి.)

తాడేపల్లిగూడెం

అక్టోబరు 11:—కొచ్చిన్ ప్రభుత్వ ప్రతినిధి రామన్‌గారు, గైరిసన్ పబ్లిసిటీ ఆఫీసరు బి. మాధవరావు నాయుడుగారు, యిచ్చట బియ్యము కొన మక్కామువేసియున్నారు. (స్వ. వి.)

రాజవద్దాపురము

అక్టోబరు 11:— 10-10-42 వ తేదిని తిరుత్తినితాలూకా రాజవద్దాపురము గ్రామములో మహాత్మాగాంధిగారి పటము మంగళవాద్యములతో యెడ్లబండి మీద మహావైభవముగా పూరేగింపబడెను. తదనంతరము అవర్ణ సవర్ణులకు సమముగా వినియోగములు పంచిపెట్టబడెను. (ఒ. వి.)

ఉప్పగుండూరు

అక్టోబరు 10:—

యీగ్రామములో తేది 2-9-42 మొదలు తేది 9-9-42 వరకు గాంధిజయంత్యుత్సవములు నిర్విఘ్నముగా జరుపబడెను. ఈ ఉత్సవములో విద్యార్థులు, యువకులు మిక్కిలి ఉత్సాహముతో పనిచేసిరి. నిన్న సాయంకాలము నాయకుల పటములతో నిర్మింపబడిన ఒకప్రభ, ఊరేగింపు జరిగెను. (ఒ.వి.)

ముత్తుకూరు

అక్టోబరు 8:—ఈనెల 4వ తేదీన యీగ్రామములో శ్రీ బి. హనుమంతరావు (డెప్యూటీ తహశీలుదారునివారు) కొందరు రయితుల సహకారముతో సప్తసంఘము నొకదానిని స్థాపించి పేదలకు సలీసు ధరకు బియ్యమును విక్రయించు యేర్పాటు చేసినారు. (ఒ. వి.)

గుంతకల్లు

అక్టోబరు 11:—స్థానిక వర్తక ప్రముఖులు కర్నాటకం రామయ్యశ్రేష్ఠి, దేవేంద్రప్ప శ్రేష్ఠి, వ. ఆదప్పగార్లు చందాలు వేసుకొని బీదలకు అన్నదానం చేయుచున్నారు. శ్రీ గొల్ల నారాయణప్పగారు తమమండిలో బీదలకు జొన్నలు రూపాయికి పదిశేర్లు చొప్పున ఇచ్చుచున్నారు. (స్వ. వి.)

వెంటపాడు

తాడేపల్లిగూడెం, అక్టోబర్ 11:—

నిన్న వెంటపాడు పంచాయతీ కోర్టు ప్రసిడెంటు ఎన్నికలు పోలీసు బందోబస్తుతో జరిగెను. బండారు గోపాలరావుగారు అధ్యక్షుడుగా యెన్నుకోబడిరి.

వెంటపాడు ట్రయినింగు స్కూలు ప్రధానోపాధ్యాయుడు, అసిస్టాంటులగు పి. వెంకట్రావు, డి. రామమూర్తిగార్లు భీమునిపట్నం ట్రయినింగుస్కూలుకు బదిలీచేయబడిరి. భీమునిపట్నం ట్రయినింగుస్కూలు అసిస్టాంటు వెంటపాడుకు ప్రధానోపాధ్యాయుడుగా బదిలీచేయబడెను. (స్వ. వి.)

నంద్యాల మ్యునిసిపలు సంఘం

నంద్యాల, అక్టోబరు 9:—

వైస్‌ఛైర్మెన్‌గారగు శ్రీయుత రాజా పెద్దసుబ్రాయుడుగారి అధ్యక్షతను నంద్యాల పురపాలక సంఘ సమావేశము జరిగెను.

మునిసిపాలిటియందు ఉద్యోగము జేయుచుండు స్వీపర్లకు, స్కావెంజర్లకును 1-4-43 నుండి బోనసుఘండు స్కీమును ప్రభుత్వమువారి వుత్తర్వుల ప్రకారము, అమలుబెట్టుటకు తీర్మానించి, రాబోవు బడ్జెటులో ఆ స్కీమును జేర్చ కమీషనరుగారిని కోరిరి. రెండవతరగతి ఆరోగ్యాధికారిని యీమునిసిపాలిటికి నియమించు విషయము నాలోచించి, రాబోవుబడ్జెటునందా స్కీము నాలోచించ వాయిదావేసిరి.

పురమందలి మునిసిపల్ డిస్పెన్సరీయందు ఒక లేడి డాక్టరును నియమించ నాలోచించబడుచుండుటచే యిచట హెల్తు విజిటరును నియమించ నవసరము లేదని తీర్మానించబడెను. యూనాని ఆస్పత్రి భవన నిర్మాణమునకు రివైజ్డు ఎస్టిమేటు రు3150లు కాన్సిలువారిచే ఆమోదించబడెను.

ఇచటి ముస్లిం ప్రాథమికపాఠశాలలందలి బీద విద్యార్థులకు పుస్తకాలు, బలపములు సరఫరాజేయ రు 100 మంజూరు చేయబడెను.

కీ॥ శే॥ శ్రీ కే. వి. రెడ్డినాయుడు గారి నిర్యాణమునకు కౌన్సిలువారు విచారము వెలిబుచ్చిరి.

రోడ్ల అభివృద్ధి గ్రాంటు వినియోగం

నంద్యాల, అక్టోబరు 12:—

నంద్యాల మునిసిపాలిటి రోడ్ల అభివృద్ధికిగాను ప్రభుత్వమువారిచే యొసంగబడిన అడిషనల్ టోల్ కంపెనీ సేషన్ గ్రాంటను దాదాపు రు 9,000/-ల మొత్తమును, యిచటి పురపాలకోన్నత పాఠశాలకును, మహమ్మదీయ మాధ్యమిక పాఠశాలకును, అవసరమగు భవనములనిర్మాణమునకు వుపయోగించ, పురపాలక సంఘమువారి తీర్మానానుసారము ప్రభుత్వమువారు అంగీకరించి, వుత్తరువుల బంపియున్నారు. (స్వ. వి.)

సహకారోద్యమపు భవిష్యత్తు

తూ॥గో॥ జిల్లా సహకారసభలో అధ్యక్షుని ప్రసంగం

ఆహారపదార్థముల ఉత్పత్తిని అధికము చేయుటకు ఒక సూచన

(స్వకీయవిలేఖరి)

కాకినాడ, అక్టోబరు 11:—

6 వ తూర్పు గోదావరిజిల్లా సహకార మహాసభ యీరోజున పి. ఆర్. కాలేజీలో శ్రీ కేశానపల్లి కాళిదాసుగారి యధ్యక్షతన క్రింద సమావేశమయ్యెను.

రావుసాహెబు కావలి సీతారామయ్యగారు, ఆహ్వానసంఘాధ్యక్షులు, సహకార సేవకులకు, అభిలాషులకు తత్వవేత్తలకు స్వాగత మొసంగిరి.

అధ్యక్షోపన్యాసము

శ్రీ కె. కాళిదాసుగారు తమ అధ్యక్షోపన్యాసములో సహకారోద్యమ వ్యాప్తికి, హెచ్చుగ సహకార క్రయ విక్రయ సంఘాలనిర్మాణానికి, సహకారసభ్యులెల్లరు విరివిగ తోడ్పడవలెనని హెచ్చరించి ఇట్లు చెప్పిరి:—

సహకారోద్యమము ప్రేమ, ఐకమత్యము నాధారముచేసికొని వ్యాపారము మూలవిరాట్టుగా నుండి కొనసాగింపబడుచున్నది. జాతి, మత వివక్ష లేకుండ పనిచేసే సావకాశ మిందుకలదు. సహకారశక్తి లేనినాడు శాంతికి వ్యతిరేకము జరుగును. ప్రపంచమంతా నల్లకారుమబ్బులతో నిండి, స్వార్థి లాభ, అసూయలతో అమానుషమైన దారుణకృత్యాల కాలవాల మయినది. సహకార సమ్మేళనమునకు చెందిన మనము యిప్పటి విపరీత సంఘర్షణలమధ్య, యుద్ధానంతర పునర్నిర్మాణ కార్యక్రమందు చేయవలసిన ప్రత్యేకకృషి కలదు. స్వాతంత్ర్యసూత్రాలు, ప్రజాస్వామిక సిద్ధాంతాలు విజయము పొందేందుకు మనశక్తి ధారపోయాలి. సహకార పద్ధతులపై నూతన వ్యవస్థ ఏర్పరుచుటకు యితరులతో మనము కూడ చేతులు కలుపవలసి యున్నది.

ఆహారపదార్థముల ఉత్పత్తి

ఆహారపదార్థముల పండించుటకు మాత్రము అనుపయోగముగా నున్న భూమి ప్రభుత్వానిదైనా, జమీందారిదైనా సరే వెంటనే విడుదల చెయ్యాలి. అప్పుడు 'ఆహారపదార్థములు ఎక్కువ పండించండి' అని చెప్పిన ప్రయోజన ముండును. దీనికి ప్రత్యేక మొకశాఖను ప్రభుత్వమువారేర్పరచి, వారిచే చురుకుగా పనిచేయించుచు అజమాయిషీ చేయుచుండవలెను. దీనికి మూలధనము లేదని చెప్పడం ఒకకారణంగా ఎంచరాదు. ప్రభుత్వమువారు తగిన సదుపాయాలు కలుగజేస్తే సహకారసంఘాలు పెట్టబడి పెట్టి దీనికి తగినప్రోత్సాహముతో జయప్రదముగ కొనసాగించుటకు చాలవరకు తోడ్పడుననుటలో సందియము లేదు.

తీర్మానాలు

సహకార విచారణసంఘంవారి సూచనలలో పెక్కింటిని ప్రభుత్వంవారు అంగీకరింపకుండుటకు ఆక్షేపణ తెలుపుచు జిల్లాకు ఒక సెంట్రలుబ్యాంకి ఉండవలెనని రాష్ట్రీయబ్యాంకి గావించినసూచనను ఖండించుచు తీర్మానములు గావింపబడెను.

వసుమతిధాన్యము

విత్తనాల స్వచ్ఛ ఏర్పాటులు

తూర్పుగోదావరిజిల్లా సంఘ కార్యదర్శి శ్రీ దుగ్గిరాల సూర్యప్రకాశరావుగారు కాకినాడనుంచి యిట్లు వ్రాయుచున్నారు:-

వసుమతిధాన్యమును గురించి కోయంబత్తూరునందున్న ధాన్య పరిశోధనాధికారి యొద్దనుండి మాకు జవాబు వచ్చెను. ఆ ధాన్యపు విత్తనములను తెప్పించి మేము సప్లయిచేయవలెనని నెల్లూరు, నేలము, కర్నూలుజిల్లాలనుండి యచటివారు కోరిరి.

వసుమతి ధాన్యవిత్తనములను కోయంబత్తూరునుండి కాకినాడలో నున్న తూర్పు గోదావరిజిల్లా అగ్రికల్చరలు ఆఫీసరుగారికి పంపుదురు. ఆయన రాకపోకల ఖర్చులు తరుసువిరుసులు చూచి విక్రయధర నిర్ణయింతురు. విత్తనములు కావలసినవారు ఆ అగ్రికల్చరు ఆఫీసరుగారికి వ్రాసి ఖరీదు వారికి వెల్లించి వానిని బడయవచ్చును.

ఈ జిల్లాసంఘమునకు రాగల మార్చినెలలో ఒకబస్తా అందించుదుమని యు, ఆ ధాన్యము సంఘసభ్యులు స్వల్ప మొత్తములుగ తీసుకొని చిన్న చిన్న ఖండములలో పెంచి, విత్తనములు వృద్ధిచేయుడని సలహానిచ్చిరి. అట్లు చేయుదుము. (స్వ. వి.)

శ్రీ మా॥ బుచ్చిసుందర రామశాస్త్రిగారు

బెజవాడ పౌరుల సన్మానము

(స్వకీయవిలేఖరి)

బెజవాడ, అక్టోబరు 12:—

బెజవాడ రామమోహన లైబ్రరీలోని కాళా సూర్యనారాయణరావు హాలునందు తెనాలి వాస్తవ్యులును సకవితా ధురంధరులు, మధురభారతి బిరుదాంకితులు, హాస్యకవితావిలాసులు, శ్రీ తిరుపతి వెంకటేశ్వరకవుల శిష్యులునగు మాధవపెద్ది బుచ్చి సుందరరామశాస్త్రిగారికి సన్మానము బెజవాడ పౌరులు జరిపిరి.

ఆ సభకు శ్రీ వున్నవ లక్ష్మీనారాయణ పంతులుగారు అధ్యక్షతవహించిరి. శ్రీసుందరరామశాస్త్రిగారికి బెజవాడ పౌరుల తరపున మల్లాది చంద్రశేఖరరావు పంతులు, బి. ఏ. బి. యల్. గారు సన్మానపత్రము భద్రరుపంచలు సువర్ణ గంటా కంకణమును బహుమతిగ నొసగిరి.

అధ్యక్షులు వుపన్యసించుచూ దేశమందు తెనుగుభాషయందు గొప్పపేరు ప్రతిష్ఠలు గల కవులు చాలామంది కలరనియు, ఇతర భాషలందు అంతమంది లేరనియు చెప్పుచు పూర్వకవిత్వమునకు ఇప్పటికవిత్వమునకు భేదమును చూపిరి.

సభాప్రారంభకులగు కాటూరు వెంకటేశ్వరరావుగారు, వుపన్యసించుచు నశించిపోతూవున్న కవిత్వమును తిరుపతి వెంకటకవుల ప్రచారమువల్లను అవధానమువల్లను వృద్ధికి తెచ్చిరని వారిశిష్యుడగు సుందరరామశాస్త్రిగారిని సత్కరించుట సమంజసమనిరి.

ప్రశంసలు

శ్రీ విశ్వనాథ సత్యనారాయణగారు, అడివి బాపిరాజుగారు, తల్లావఝుల శివశంకరశాస్త్రిగారు జమ్ములమడుగు మాధవరాయ శర్మగారు సుందరరామశాస్త్రిగారి సుగుణములను గురించి వారి కవిత్వమును గురించి వుపన్యసించిరి. తుమ్మల సీతారామయ్యగారు, ఘాళిపాళ సూర్యనారాయణగారు పద్యములు చదివిరి.

సి. రాజగోపాలాచారిగారు, రాజపోషణలేక విదేశప్రభుత్వము దీనిని ఆదరించకపోయినను మనలోవుండే దేశాభిమానం భాషాభిమానంవల్ల ఈ కవిత్వము నశించకుండా వుండి ఇప్పుడు బాగా అభివృద్ధిఅవుచున్నదని చెప్పిరి.

మాధవపెద్ది బుచ్చి సుందరరామశాస్త్రిగారు వారియొక్క సహజపాండిత్య పటిమతో వ్రాయబడిన పద్యములు చదివిరి.

ఆంధ్రవేవరు మిల్సువారి ఉచిత వైద్యశాల

రాజమండ్రి, అక్టోబరు 11:—

ప్రస్తుతము ఆంధ్రపేపరుమిల్లుకు ఏజంట్లుగా పనిచేయుచున్న ఖైతాన్ అండ్ ఆప్టీ కంపెనీవారు 5-10-42 వ తేదీ సాయంకాలము మిల్లులో పనిచేయుచున్న పనివారికిన్ని తదితర బీదలకున్ను ఉపయోగపడునట్లుగా ఉచితవైద్యశాల నొకదానిని ఏర్పాటుచేసిరి. డిస్ట్రిక్టుజడ్జిగా ఉన్న శ్రీ అనంతనారాయణన్, ఎమ్. ఏ., ఐ. సి. యస్. గారు, ప్రారంభోత్సవము జరిపిరి. అల్పాహారములతో సభ ముగిసెను. (స్వ. వి.)

ఉల్లాసముగల పిల్లలు కుటుంబమున కానందము. లివర్ & స్పీను వ్యాధి నుండి లివరైట్సుతో కాపాడును.

లివరైట్సుకంపెనీ

హెడ్ ఆఫీసు: తణుకు వ॥ గోదావరి.

కావలెను.

నెలకు రు 100 లు మొదలు రు 300 లు వరకు సంపాదించుకోదలచిన స్త్రీలకు పురుషులకు మంచి సమయం. పెట్టుబడిలేదు. స్వగ్రామంలోగాని తీరికసమయంలో పనిచేయవచ్చు. పూర్తి వివరాలకోసం వ్రాసి తెలిసికొండి. 2 (2-85)

లండన్ కమర్షియల్ కంపెనీ,
పో. బా. 165 (A. W. M) లాహోరు (ఇండియా.)

LONDON COMMERCIAL CO.,
Post Box No. 165 (A. D. M.) Lahore. (India)

ఈ అవకాశాన్ని పోగొట్టుకోకండి.

మీలో ప్రతి ఒక్కరూ రు. 2000/-ల మొత్తం బహుమతిని పొందగల పోటీ ఇది ఒక్కటే.

నిబంధనలను వివరములను జాగ్రతగా చదవండి.

పోటీ నెం. 40.) (ఆఖరు పోస్టింగ్ తేదీ 27-10-1942.



అన్ని సరియైన 14 ప్రైజులు పంచబడును. ఈ దిగువ ప్రైజులన్నియు ఆయాగెల్చువారులకు గ్యారంటీ చేయబడినవి. వసూలును బట్టి అవి యెన్నడు మారవు.

బొంబాయి ఇండియన్ బ్యాంకు లిమిటెడ్‌లో డిపాజిట్టు చేయబడిన మా సీల్డుసొల్యూషనుతో సరిగానుండు అన్ని సరియైన సొల్యూషను పంపు ప్రతివారికి అన్ని సరియైనబహుమతులు రు. 2000/-

రూ. 100/-ల బహుమతి యే రెండు వరుసలైన సరిగానున్న ప్రతివారికి
రూ. 20/-ల బహుమతి యే 1 వరుసయైన సరిగానున్న ప్రతివారికి
రూ. 5/-ల బహుమతి మొదటి రెండు అడ్డపుఅంకెలు సరిగానున్న ప్రతివారికి

ఈ చదరములో 8 మొదలు 23 వరకు గల అంకెలను వాడి వేసిన అంకె మళ్లీవేయకుండ, ప్రతి కాలము వరుసయున్ను, రెండు హైమూలలు కూడిన మొత్తం 62 వచ్చునట్లు కూర్చవలెను.

ఆఖరు పోస్టింగు తేదీ 1942 అక్టోబరు 27

అన్ని ఎంట్రీలు 1942 సం॥ అక్టోబరు 31-వ తేదీవరకు తీసుకొనబడును. తర్వాత వచ్చిన యేయెంట్రీగాని విచారింపబడదు.

ఫలితములు 1942 సం॥ నవంబరు 13-వ తేదీన పోటీదార్లకు పంపబడును. ఫలితములు చేరనిచో ఒక వారము రోజులలో మాకు తెలియపర్చవలెను.

ప్రవేశరుసుము:—ఒక యెంట్రీకి 1 రూపాయి, 3-కి రూ 2/-లు. 8-కి రూ 5/-లు.

నిబంధనలు:— పైన చెప్పిన రేటుప్రకారం తెల్లకాగితంమీద ఎన్ని జవాబులైనను పంపవచ్చును. రుసుము, మనిఆర్డరు లేక ఇండియన్ పోస్టలు ఆర్డరుద్వారా పంపి, యం. ఓ. రసీదును యెంట్రీలతో పంపవలెను. ఈపోటీలో అన్నీ సరియైన ప్రైజులు గెల్చువారి సంఖ్యనుబట్టి పంచిపెట్టు మొత్తము రు. 28,000/- లకు హెచ్చుగాని తగ్గుగాని యగును. మా సీల్డు సొల్యూషనులోని ప్రతి అరకు, సంఖ్యకు సరిగా నున్న సొల్యూషను మాత్రమే సరియైనదిగా పరిగణింపబడును. మీరు పంపే యెంట్రీలకు వరుస నెంబరు వేసి అందులోపంపే ఎంట్రీలమొత్తము సంఖ్యను తెలుపుడు. Write your name, address and entry figures clearly in English only. ఫలితములకు ఎంట్రీలతో చీటి అంటించిన మీ అడ్రెసు వ్రాసిన కవరును పంపవలయును. ఈ పోటీకి సంబంధించిన విషయము లన్నిటిలో మేనేజరు నిర్ధారణే కడపటిది. అదే న్యాయరీత్యా బద్ధమైనది. ఇది ప్రవేశమునకు ముఖ్యమైన షరతు. మీ జవాబులను, రుసుమును పంపు విలాసం.

Sealed Solution to Contest No. 38

1st Row	18	6	21	9
2nd Row	13	17	10	14
3rd Row	7	19	8	20
4th Row	16	12	15	11

The Manager,
The National Distributing Co.
Mherwan Building, (A.P.D.) Sir Pherozeshah Mehta Road, Fort, BOMBAY.

వచ్చేవారం వెల్వడనున్న మా దీపావళి ఆఫరునకు వేచియుండుడు.

వివరాలు కోరువారికి ఉచితంగా పంపబడును.

మేము దాన్నిచేయడానికి సహాయం చేస్తాం—అదెంతమంచిదో మాకు తెలుసు



సన్‌లైట్ ప్యాక్టరీలో ముద్రలుపేయడమే నా పని. ఈ సబ్బుమైన ఈ పేరుముద్రలుచేసే యంత్రం దగ్గరనేనుంటాను. సన్‌లైట్ సబ్బు—రోజూ వేలకొద్దీ సబ్బులమీద నేనూ. నా యంత్రమూ ముద్రలు వేస్తూఉంటాము. కొనేవాళ్లకి ఈ ఉత్తమమైన సబ్బుతప్ప ఇంకొకటేమీ కానరుండా ఉంటానికే దీని మీద ఈ పేరు ముద్రిస్తాము. నాతోకలసి పనిచేసేవారిచే కాకతైలములతో తయారుచేయబడే యీ బంగారు వన్నెగలసబ్బు మిగతాబాటి అన్నిటికంటె ఎంత శ్రేష్ఠమైనదో నాకుతెలుసు. యిది నాకు సంతోషము.

సన్‌లైట్ సబ్బు

S. 48-460 TL

LEVER BROTHERS (INDIA) LIMITED

ఈ సంవత్సరం ఒక్క ఐదు అణాలకు

మంచి

చిత్రాలు



క్రొత్త సైన్ 'కొడాక్'ను కొనుటకు కష్టమయిన యెడల ఎరువు తెచ్చుకొనుము.

చిత్రంలో ఋతుపవన దృశ్యాలు కన్పించవలెన — మేఘములు ఆకాశములో పరుగిడుట; కుంభవర్షాలు; జలపాతములు; ఆనందమైన సముద్రములు; పొలములలోని సౌందర్యమైన పచ్చనిగడ్డి.

నవీనకళలతో నిండియుండి మంచి దృశ్యములతోకూడిన చలనచిత్రములను తీయుటకిదియే మంచి తరుణము.

సూపర్—X ఫిల్మ్. చాలచౌకయైన పైన్ కొడాక్‌తో మేఘాలతోగూడిన ప్రదేశములలోగూడ అతి త్వరితముగా ఫోటోలను తీయుటకు వీలగునది రు. 9-9 0 ఖరీదుచేసే ఫిలింలోల్ - ఎనిమిది, ముప్పది దృశ్యముల నిచ్చును.

సూపర్—X X ఫిల్మ్ : పైన్ కొడాక్ 16 మి.మి. ఇది ఇంకా త్వరితము. పెద్ద చిత్రములకుగాన దీని ఖరీదు కొద్ది జాస్తి



కొడాక్ లిమిటెడ్, (ఇంగ్లండులో స్థాపింపబడినది.) బొంబాయి-కలకత్తా-లాహోరు-మద్రాసు.

FINE OPPORTUNITIES OCCUR IN THE ROYAL INDIAN NAVY, THE INDIAN ARMY AND THE INDIAN AIR FORCE FOR

CLERKS & STOREMEN

Minimum pay all grades Rs. 60 p.m. rising in certain cases to Rs. 300 p.m. plus free Food, Clothing and Accommodation, where admissible. Generous expatriation allowance for overseas service.
Rapid promotion possible for efficient men with considerable increases in pay.

INITIAL TERMS OF SERVICE

Duration of War and up to 12 months thereafter subject to proviso that individual's services are so long required.
All candidates must be prepared to serve Overseas if required to do so.

QUALIFICATIONS

Age 17½ to 41 years - Physically fit.
Matriculates or men up to Matriculate standard.
Able to read English and write it legibly.
Previous office experience and ability to use a typewriter desirable.

APPLY TO THE NEAREST TECHNICAL RECRUITING OFFICE

AHMEDABAD—Lal Darwaza, Mirzapur Road.
IBALA CANTT.—31, Alexander Road, Near Butchery.
BANGALORE—Cornwallis Barracks, Trinity Road.
BELGAUM—Old Telegraph Office, Bungalow No. 39.
BEZWADA—Congress Office Road, Governorpet.
BOMBAY—Esplanade Maidan (North), Dhobi Talao, Bombay No. 1.
CALCUTTA—3, May Road, Hastings.
CAMPBELLPORE—Opposite Supply Depot.
COIMBATORE—Trichy Road.
DELHI—No. 1, Lothian Road, Kashmere Gate.
HYDERABAD—Bungalow No. 12, Near Bhai Band Club.
JHELUM—Jada Road.
JULLUNDUR CANTT.—1, Cantonment.
KARACHI SADDAR—10/1, Fowler Lines.
LAHORE—22, Davis Road.
LUDHIANA—Sheepshank Road.
LUCKNOW—Eastern Area, Hazratganj.
MADRAS—Pudupet Lines, Pudupet, Mount Road, P.O.
NARAYANGANJ—Tan Bazar Road.
NAGPUR—Assembly Rest House.
PATNA—Exhibition Road.
PESHAWAR CANTT.—Jamrud Road.
POONA—Staunton Road.
QUETTA—C/o The Administrative Commandant.
RAWALPINDI—125, Market Road.
SARGODHA—No. 2, Civil Lines.
SIALKOT—Krishna Lodge, Near Bhed Nala Bridge, Kachehry Road.
TRICHINOPOLY—Madura Road.
TRIVANDRUM—Railway Station Road.

ఖద్దరు భాండారం అక్రమసంఘ ప్రకటన

—(:)—

బీహారు పరిస్థితులు - ప్రభుత్వ ప్రకటన

సికింద్రాబాదులో అరెస్టులు

(అసోసియేటెడ్ ప్రెస్)

కమిల్లా, అక్టోబరు 12:—

భారత స్వేచ్ఛ సంఘంవారు బెంగాలులో కమిల్లాలో యేర్పరచిన ఖద్దరు భండారు అక్రమసంఘమని అధికారులు ప్రకటించారు. ఆ యింటి తలుపులకు తాళములను సీళ్లను వేశారు.

పోలీసు కానిస్టేబులు హత్య-అరెస్టులు

కలకత్తా, అక్టోబరు 13:—

కలకత్తాలో దవకగజు అనే పేటలో గోలకుపాలు సందులో నిన్నరాత్రి 8½ గంటలకు యెవరో వకపోలీసుకనిస్టేబును కత్తితో పొడిచారు. అతనిని వెంటనే మిటుఘర్డు హాస్పిటలుకు తీసుకొనివెళ్లారు. అతడు నేడు వుదయమున చనిపోయాడు. పోలీసువారు సందులో చాలా యిళ్లను సోదా చేశారు. 24 మంది యువకులను అరెస్టుచేశారు.

సమష్టి జరిమానాలు

కలకత్తా, అక్టోబరు 13:—

"బెంగాలులో బరద్వాను, మిదునాపూరు జిల్లాలలో కొన్నిగ్రామాల ప్రజలు యిళ్లను తగులబెట్టుట, నాశనము, దౌర్జన్యము మొదలయినవేరాలను చేసినందున ఆగ్రామాలమీద 25000 రూపాయలు సమష్టి జుర్మానా వేయబడెను" అని బెంగాలు దొరతనము వారు ప్రకటించారు.

ఫార్వర్డుబ్లాకు వర్కర్ల విడదల

కమిల్లా, అక్టోబరు 13:—

ఫార్వర్డుబ్లాకు అక్రమసంఘమని ప్రకటించబడినందున కమిల్లాలో ఫార్వర్డుబ్లాకు సహకార్యదర్శి మాల్వీజమీరుద్దీనుభూయాయాగారికి మూడుసెలల క్రితము శిక్ష వేయబడెను. ఆభయ ఆశ్రమములో వున్న డాక్టరు సుశేశబోసుగారిని సెక్యూరిటీ బైదిగా డిటెయిను చేశారు. వీరినిద్దరినిన్నీ ఆభయ ఆశ్రమం వర్కరు వకనినిన్నీ నేడు విడుదలచేశారుగాని మాల్వీగారికిన్నీ బోసుగారికిన్నీ కొన్ని నియమములను యేర్పరిచారు.

ఫార్వర్డుబ్లాకు వర్కరులలో ముగ్గురిని అరెస్టుచేశారు. మరి అయిదుమందికి కఠిన శిక్షలను వేశారు. కొందరికి మూడేళ్లున్ను కొందరికి రెండేళ్లున్ను శిక్ష వేయబడెను.

బీహారులో అల్లరులు ప్రభుత్వప్రకటన

పాట్నా, అక్టోబరు 13:—

బీహారు రాష్ట్రంలో అల్లరులను గురించి బీహారు గవర్నమెంటువారు నిన్న రాత్రి యీలాగు వక ప్రకటన చేశారు:—

చాలాచోట్ల యింకా టెలిగ్రాఫుతీగెలను నరుకుతూనేవున్నారుగాని, అధికారులు వెంట వెంటనే వాటిని పరిచేస్తున్నారు. సమీపగ్రామాలలో వక్కొక గ్రామంమీద రు. 500 లు సమష్టిజుర్మానా వేయబడుతున్నది. దానిని గ్రామస్థులవద్దనుంచి వసూలు చేస్తున్నారు.

హజారీబాగు జిల్లాలో రైలుమార్గములను కాపాడుటకు యేర్పాటు చేయబడెను.

ఘనచారులో యీ నెల 5 వ తేదీని రైలుమార్గమును పాడుచేయుటకు ముగ్గురు ప్రయత్నించారు. పోలీసువారు వీరిలో వకనిని అరెస్టుచేశారుగాని చాలా మంది ప్రజలు వచ్చి వానిని విడిపించుకొని పోయారు. తరువాత వీరిని ముగ్గురినిన్నీ గ్రామస్థులలో మరి నలుగురినిన్నీ అరెస్టుచేశారు.

ఈ నెల 8 వ తేదీని జారియాకు 12 మైళ్ల దూరంలోవున్న దిమగరు గ్రామం వద్ద కావలివున్న వక కనిస్టేబును ప్రజలు కొట్టబోగా అతడు వారిమీద ఒకసారి తుపాకిని కాల్చాడు. సంపులో ఒకనికి గాయాలు తగిలాయి.

ముజఫరుపూరుజిల్లాలో సదరు హోజీపూరు సబుడివిజనులలో 539 మందిని గ్రామాధికారులనుగా నియమించారు.

తుపాకి కాల్పువల్ల మరణం

శరణులో ఒక బ్రిటిషు ఆఫీసరున్ను ఒక పోలీసు సబు యిన్‌స్పెక్టరున్ను పరారియైన వకనిని అరెస్టు చేయబోగా అతడు వారిని కొట్టడానికి సిద్ధపడ్డాడు. ఆఫీసరు ఆత్మరక్షణంకోసం తుపాకిని కాల్చాడు. ఆమనుష్యుడు దానివల్ల తర్వాత చనిపోయాడు.

రాంచీజిల్లాలో దుమరుపంకు డాకు బంగళాను నష్టపరుచుటకు 40 మంది తానాభగతు లేగవారు రాగా పోలీసువారు వారిలో 6 గురిని అరెస్టుచేశారు. తక్కినవారిని తరిమేశారు.

పోస్టాఫీసును తగులబెట్టుట

మనభూమి జిల్లాలో ఝాగముండాలో కొందరు పోస్టాఫీసును తగులబెట్టారు. ప్రజలు మంటల నార్పేశారు.

శ్రీమతి పద్మజానాయుడుగారు మొదలైనవారి విడుదల

సికిందరాబాదు, అక్టోబరు 10:—

శ్రీమతి సరోజినీదేవిగారి కుమార్తె శ్రీమతి పద్మజానాయుడు కన్య, జి. రామాచారిగారు మొదలైనవారు గత వారంలో సభను జరిపినందుకు అరెస్టుచేయబడిరి. గత నెల 22 తేది డాక్టరు జి. ఎస్. మేలుకోటగారిని అరెస్టుచేశారు. వీరిని ముగ్గురిని నేడు యే మరతులున్ను లేకుండా వదిలేశారు.

ఈ నెల 10 వ తేదీ మొదలు నేటివరకు కాంగ్రెసు వూతపదాలను పలికినందుకు సికిందరాబాదులో 18 మందిని అరెస్టు చేశారు.

ముద్రాలయముల సోదా

బెంగుళూరు, అక్టోబరు 13:—

నేడు బెంగుళూరులో పోలీసువారు జనవాణీ, సుబోధ ముద్రాశాలలను సోదా చేశారు. జనవాణి కార్యాలయములో యేమీ దొరకలేదు గాని సుబోధకార్యాలయములో గాంధిమహాత్ముని "ఇండియాను వదలుడు" అనే గ్రంథముయొక్క కన్నడభాషా ప్రతులను తీసుకొనిపోయినారని తెలిసింది.

బెంగుళూరు సెంట్రలు కాలేజీ విద్యార్థి ఒకడు సభలో వుపన్యసించినందుకు అతనికి 9 నెలలు కఠినశిక్ష వేయబడెను.

మధ్యరాష్ట్రములు :

పోలీసుస్టేషనుతగులబెట్టినందుకుశిక్ష

నాగపూరు, అక్టోబరు 13:—

నాగపూరులో నాల్గవనంబరు సర్కిలులో పోలీసుపోస్టును తగులబెట్టినందుకు 7 మందిమీద కేసుచేయబడెను. వీరిలో నలుగురు వకపోలీసు కనిస్టేబును చంపారని వారిమీద లేబడినకేసులో యింకొకకోర్టు వారు వారికి నలుగురికిన్నీ ఉరిశిక్ష వేశారు. తక్కిన ముగ్గురికిన్ని నేడు చెరి 8 యేళ్లు కఠినశిక్ష వేయబడెను.

ప్రభుత్వోద్యోగుల హత్యలు 408 మంది మీద కేసులు

నాగపూరు, అక్టోబరు 13:—

మధ్యరాష్ట్రములో చిమూరు గ్రామములో వకసబుడివిజనలు మేజస్ట్రేటును, వకనాయితహసీల్దారును చంపినందుకు 71 మందిమీద కేసు చేయబడెను.

వక పోలీసు సర్కిలు యిన్‌స్పెక్టరును, వకకనిస్టేబును చంపినందుకు 57 మందిమీద కేసుచేయబడెను.

ఇళ్లను తగులబెట్టుట, దోపిడులను చేయుట మొదలయిన నేరములను చేసినందుకు 117 మందిమీద కేసు చేయబడెను.

చిల్లరనేరాలను చేసినందుకు 163 మందిపై కేసుచేయబడెను. మొత్తము 403 మందిమీద కేసుచేయబడెను. నేడు వుదయమున చాందాలో స్పెషలుజడ్జీ టి.డి.వి. కొండనుగారు యీ కేసుల విచారణను ప్రారంభించారు.

పంజాబు :

లాహోరుజిల్లాలో సభల నిషేధం

లాహోరు, అక్టోబరు 13:—

లాహోరుజిల్లాలో వక నెలవరకున్ను సభలను వూరేగింపులను జరుపగూడదని జిల్లా మేజస్ట్రేటు గతనెల 8 వ తేదీని వుత్తరవు చేశాడు. ఇది యీనెల 8 వ తేదీతో అంతరిస్తుంది. గనక గవర్నరు దీనిని మరి రెండు నెలలవరకున్ను అమలులో పెట్టాడు.

బొంబయి :

జిల్లాబోర్డు ఉపాధ్యక్షుని రాజీనామా

బెల్గాం, అక్టోబరు 11:—

బెల్గాంజిల్లాబోర్డుఉపాధ్యక్షుడు మనప్పమంబరడ్డీగారు ఆపదవికి రాజీనామానిచ్చారు.

నిప్పుపెట్టు ప్రయత్నం

బెల్గాం జిల్లాలో హన్నికట్టి, హల్లినరడి, హిరేచానేవాడి గ్రామాలలో గ్రామచావిడులను తగులబెట్టుటకు కొందరు ప్రయత్నించారు.

టెలిగ్రాఫుతీగెలను నరికినందుకు కేసు

పూనా, అక్టోబరు 13:—

పూనాజిల్లాలో కురందవాదులో టెలిగ్రాఫు తీగెలను నరికినందుకు 12 మందిమీద కేసుచేయబడెను. వారిలో 8 మంది సత్ప్రవర్తనకు బాండులనిచ్చినందున వారిని వదిలేశారు. ఇద్దరికి చెరి 12 నెలలున్ను, మరి యిద్దరికి చెరి 6 నెలలున్ను కఠినశిక్షలను వేశారు. మొదటివారిద్దరికిన్ని చెరి రు100లు జుర్మానాకూడా వేయబడెను.

న్యాయవాది అరెస్టు

బీజపూరులో న్యాయవాది జి. ఎల్. కంబూరీగారిని అరెస్టుచేశారు.

నలుగురు స్త్రీలకు శిక్ష

బొంబాయి, అక్టోబరు 13:—

నలుగురు స్త్రీలు యీనెల 4 వ తేదీని బొంబాయిలో దాదరులో విన్సెంటు రోడులో నగరసంకీర్తనమును జరిపినందుకు వారిమీద కేసుచేయబడెను. వారికి నేడు రాజధాని మేజస్ట్రేటు చెరి రు 150 లు జుర్మానాయున్ను లేక చెరి 3 నెలలు విడిపైదున్ను వేశాడు.

శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారి అరెస్టు

—(*)—

నెల్లూరు జిల్లాబోర్డు మాజీ అధ్యక్షుని అరెస్టు

కర్నూలుజిల్లాబోర్డు అధ్యక్షుడు ఉద్యోగమునుండి తొలగింపబడిరి

(మా విలేఖరులనద్దనుండి)

నెల్లూరు, అక్టోబరు 13:—

మద్రాసు ప్రభుత్వమున స్థానికస్వపరిపాలనా శాఖామాత్యులుగనుండి విరమించిన శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారిని నేడు సాయంత్రం పోలీసువారు ఇండియా డిఫెన్సు రూల్సుకింద నెల్లూరులో అరెస్టు చేసి పోలీసుస్టేషనులో నుంచిరి. రేపు నెల్లూరులో విచారణ జరుగునని తెలియుచున్నది.

శ్రీ వంగల్లు కోదండరామరెడ్డిగారి అరెస్టు

మున్ను నెల్లూరుజిల్లాబోర్డు అధ్యక్షులుగ నుండినట్టియు, అ. భా. కాంగ్రెసుసంఘ సభ్యులను అగు శ్రీ వంగల్లు కోదండరామరెడ్డిగారిని నేడు మధ్యాహ్నం నెల్లూరులో వారు బసచేసియున్న గృహమునందు ఇండియా డిఫెన్సురూల్సుకింద అరెస్టు చేసి పోలీసుస్టేషనుకు తీసుకొనిపోయిరి.

కర్నూలు జిల్లాబోర్డు అధ్యక్షుడు తొలగింపబడుట

కర్నూలు, అక్టోబరు 12:—

ప్రస్తుతము వేలూరు జెయిలులో నిర్బంధమునందున్న కర్నూలు జిల్లాబోర్డు అధ్యక్షులు శ్రీ బి.వి. సుబ్బారెడ్డిగారు ప్రభుత్వం వారి నిర్బంధ విధానమునకు అసమ్మతి సూచకముగ ఆగస్టు 14 వ తేదీన జిల్లాబోర్డు కార్యాలయమును మూసివైచిరి. ఈ కారణమువల్ల వీరు ఉద్యోగమునుండి తొలగింపబడినట్లు ప్రభుత్వంవారు ఉత్తరువులు ప్రకటించిరి.

కొత్త అధ్యక్షుని ఎన్నుకొనుటకై అక్టోబరు 28 వ తేదీ బోర్డు సమావేశం జరుగునని ఉపాధ్యక్షుడు సభ్యులకు నోటీసు పంపిరి.

బాపట్ల అరెస్టులు

అక్టోబరు 13:—శ్రీయుత యం. గౌరీనాథముగారు, శ్రీ బొడ్డుపల్లి క్రిష్ణమూర్తిగారు, వెదుళ్లపల్లి గ్రామకౌపురస్తుడు, డిఫెన్సు ఆఫ్ ఇండియా రూల్సు క్రింద అరెస్టుచేయబడి బాపట్ల సబ్ జైలులో రిమాండునం దుంచబడిరి.

బాపట్లజిల్లామునసబ్‌గారి కోర్టు పికెటింగు చేసినందుకు, బాపట్ల కాంగ్రెసు వర్కరు శ్రీ వక్కలగడ్డ సత్యనారాయణగారిని అరెస్టుచేసి బాపట్ల సబ్ జైలులో రిమాండునందు ఉంచిరి.

ఈమధ్య బాపట్ల టౌనులో ఆక్షేపణకరమైన కాంగ్రెసుమాటలు ఒకనాటి తెల్లవారునప్పటికి, ఇండ్లపైటి గోడలమీద వ్రాయబడి ఉండుట గమనించి వెంటనే ప్రభుత్వాధికారులు ఇదరు వ్రాయబడిన మాటలను ఇండ్ల ఖామందులు పూర్తిగ తుడిచివేయని పక్షమున శిక్షకు పాత్రులుఅగుదురని దండోరావల్ల ప్రజలకు తెలియబరచిరి.

శిక్షలు

ఒంగోలు జాయింటు మాజస్ట్రేటు శ్రీ కె. కె. దాస్‌గారు ఐ.సి.యస్. చీరాల కౌపురస్థులను శ్రీ ఏ. సింహాచలము, శ్రీ ఎస్. సుబ్రహ్మణ్యంగార్లను డిఫెన్సు ఆఫ్ ఇండియారూల్సు 35 (4), 36 (2) ప్రకారం హానికరమైన పనులు చేసినారని చెప్పబడు నేరముక్రింద ఒక్కొక్కరికి నాల్గుసంవత్సరముల కఠినశిక్ష విధించిరి.

కడవకుదురులో 12 గురి అరెస్టు

చీరాల, అక్టోబరు 13:—

కడవకుదురుగ్రామంలో యిటీవల రిపోర్టుకాబడిన లూటీంగు ప్రయత్నసందర్భములో చీరాల పోలీసువారు ఈ వారములో సదరు గ్రామస్థులను క్రి॥ ప్రా॥ కోడు 151 సెక్షను క్రింద 12 మందిని అరెస్టుచేసి ఈవూరి సబ్ మేజస్ట్రేటుగారివద్ద రిమాండుకై హాజరు పెట్టిరి. వారిని మేజస్ట్రేటుగారు బెయిలుమీద నిన్న విడుదలచేసిరి.

గ్రాండుట్రంకు ఎక్స్‌ప్రెసు

మదరాసు, అక్టోబరు 14:—

గ్రాండుట్రంకు ఎక్స్‌ప్రెసు నిన్న రాత్రి 4 గంటల సేపు అలస్యముగా చెన్నపురి చేరెను. ఈ బండికి మార్గమున ఆటంకము వల్ల అలస్యము కలిగెను.

మంచి గడియారాలు తక్కువ ధరలు



మేము యుద్ధానికిముందు కొనబంబట్టి చౌకగా అమ్ముకున్నాం. సరియైనటైము చూపుతుంది. 5 సం॥ గ్యారంటీ. క్రోమియంకేసు రిస్టువాచి రు 12/8/ గోల్డెన్ రు 14/- లేడీస్ సైజు రు 14/- రోల్డుగోల్డు రు 16/8/- రెక్టాంగులర్ రు 20/- 4 జాయల్సుగల రోల్డుగోల్డు 10 సం॥లు గ్యారంటీ రు 25/- శ్రేష్టమైంది రు 27/- పోస్టేజి అ 10 లు అదనము.

H. DAVID & CO, P.B. 11428, CALCUTTA.

దంపతుల అన్యోన్య ప్రేమ

సువాసనగల సెంటు (Magic Scent)

ఇంతవరకు విని కని యెరుఁగని నూతన పరిశోధన. ఇది ఒకవిధమైన సెంటు. దీనిని వాసన చూచినచో మీ భార్య మీపై అత్యంతానురాగము గలదై యుండును. మీ భార్య గాని భర్తగాని మిమ్ము బాగా ప్రేమింపవలె ననుకొన్నచో దీనినివాడిన చాలును. ఎల్లప్పుడు మీకు విధేయులై యుందురు. దీనికి కారణము యిది ప్రేమవ్యామోహమును రేకెత్తించును.

బుడ్డి ఖరీదు రు. 1-15 పోస్టేజి 8 అ. వేరు. 2 బుడ్లు కొనువారికి పోస్టేజి ఉచితం B(2-118)

SHRI ANAND SWAMI, Post Box 61, (A.D.M.) LAHORE.

మధుమేహము | గనేరియా

మూత్రవ్యాధులకు | (సమస్త నెగలకు)

యెక్సూరన్ (EXURON) | గన్‌రన్ (GUNRON)

దివ్యమైన ఔషధములు. వైద్యులకు యింత నిశ్చయమైనవి మరొకటిలేవు. మందుల పాపులన్నింటిలో దొరకును. లేదా మాకువ్రాయండి. చిన్న సీసా అ. 9/-మాత్రమే.

శివ్రస్ అండ్ కో, తణుకు.

Godrej గోద్రెజ్ విలువగలవస్తువుల రక్షణకు

గోద్రెజ్ కంపెనీవారి యినుపపెట్టెను కొనుము. మీకు సాటిలేని గోద్రెజ్ వేలెంట్సురక్షణ చేకూరును. ప్రతిరూపాయి ఖరీదు కు కూడా గోద్రెజ్ ఇనుపపెట్టెవలన మీకు కలుగునవి :

ఎక్కువ రక్షణము - ఎక్కువ డిజైనుబలము, ఎక్కువ బరువు, బలము లభించును.



గోద్రెజ్ ఇనుపపెట్టెలు పగులకొట్టుటకు సాధ్యముకానివనియు, ఇతరపెట్టెలు ఏగిలినట్లుగా ఎంత పెద్దదెబ్బలు తగిలినా పగలవనియు నిర్ధారణయైనది.

అగ్నిభయంలేని పెట్టెలు— పెద్ద మంటలలో వుండి, దెబ్బలు తగిలినను పగులదు. ఇవి ఎంత మంటలలోగూడ నిలచును, దెబ్బలు తగులవు పగులకొట్టుటకు సాధ్యము కానివి.

నాన్ ఫైర్ ప్రూఫ్ ఇనుపపెట్టెలు— పగులకొట్టుటకు సాధ్యముకానివి.

పాపులర్ సీపులు—ఫైర్ ప్రూఫ్ అండ్ నాన్ ఫైర్ ప్రూఫ్.

పుస్తకం రకము పెట్టెలు—నిప్పుగల్లగాని దెబ్బలవల్లగాని భయంలేదు. ఇటికపెట్టెలు ...ఇంట్లో నిల్వవుంచుకొనేందుకు పెట్టెలు.

గోద్రెజ్ అగ్నిప్రమాదము లేని పెట్టెకు ఆరు భాగములకు వేడిని లోపల వస్తువులకు తాకకుండా చేయబడినవి. గోద్రెజ్ పెట్టె పెద్ద మంటలలో వున్నను లోపలి వస్తువులకు ఏమాత్రము అపాయం లేదు.

ప్రతి గోద్రెజ్ పెట్టెకు బలమైనటువంటి మారు తాళములతో తీయుటకు వీలులేనటువంటి డబుల్ కంట్రోల్ "గార్డియన్" కలదు. గోద్రెజ్ తాళము రెండేసి తాళము చెవులు చొప్పున పంపబడును.



గోద్రెజ్ అండ్ బాయ్స్
మ్యానుఫాక్చరింగ్ కంపెనీ లిమిటెడ్
163, బ్రాడ్వే, :: మదరాసు.

ఈశ్వర్స్

గనోక్వెల్ | రత్నపురుషలేహ్యం

అన్నిసెగలను తగ్గించును. 24 గంటలలో గుణము. పత్యంలేదు. | నూరుసంవత్సరములనుండి ప్రసిద్ధికెక్కినది. బలము, రక్తము, వీర్యవృద్ధి చేయును.

నకలు మందులు చూచి మోసపోకుడు. "ఈశ్వర్స్" మరువకుడు. అన్నిషాపులలోదొరకును.

ఈశ్వర ఫార్మసీ, పి. బి. 127, మద్రాసు.

Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty Street, Madras.